గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 177, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శనివారం - 03- ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కర్ణాటక గవర్నర్ పై సీఎం సిద్ధరామయ్య ఎదురుదాడి



'ముడా' వ్యవహారంలో సిద్ధరామయ్యకు రాజ్ భవన్ షోకాజ్ నోటీసులు

కేంద్రం చేతిలో గవర్నర్ కీలుబొమ్మలా మారారన్న సిద్ధరామయ్య

తప్పు చేయలేదు కాబట్టి తానేమీ భయపడబోనని స్పష్టీకరణ

ఢిల్లీ: మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంలో రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తనకు షోకాజ్ నోటీసులు పంపడం పట్ల సీఎం సిద్ధరామయ్య మండిపడ్డారు.

## నాపై దాడికి ఈడీ ప్లాన్ చేసింది : రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



ఢిల్లీ: లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. జులై 29న పార్లమెంట్‌లో తాను చేసిన 'చక్రవ్యూహం' ప్రసంగం అనంతరం తనపై దాడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేసిందని ఆరోపించారు. తనపై దాడికి ప్లాన్ చేస్తున్నట్లు ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తెలిసిందని అన్నారు. చాయ్, బిస్కెట్లతో అధికారుల కోసం ఉత్సాహంతో ఎదురు చూస్తుంటానని ఆయన చెప్పారు. మిగతా..2లో

## నీట్ యూజీ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే లీకేజీ

పరీక్ష రద్దు అవసరం లేదని గతంలోనే తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు

తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలన్న ధర్మాసనం



ఢిల్లీ: నీట్ యూజీ పరీక్షల లీకేజీపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు (శుక్రవారం) కీలక వ్యాఖ్యలు చేసింది. పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు మిగతా..2లో

# శ్రీశైలం ప్రాజెక్టుకు డేంజర్ బెల్స్.. భారీ గొయ్యితో పెను ముప్పు

- డ్యాంకు 25.5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం చేరింది
- ఏపీ, తెలంగాణ ఇంజినీర్ల కమిటీ సభ్యులు శ్రీ శైలం జలాశయాన్ని సందర్శించారు
- డ్యాం భద్రత కోసం తీసుకోవాల్సిన చ ర్యలపై నివేదిక ఇచ్చింది
- ప్లంజ్‌పూల్‌లో భారీగొ య్యి వల్ల డ్యాంకు ముప్పు పొంచి ఉంది




మళ్లీ ఆ స్థాయి వరద వస్తే డ్యాం తట్టుకుట్టుందా? ప్లంజ్‌పూల్‌లో గొయ్యి వల్ల ప్రాజెక్టు భద్రతకు ముప్పు పొంచి ఉందా? 2009 నాటి వరదలకు ఆనకట్ట సహా కుడి, ఎడమ గట్లు ఏమేరకు దెబ్బతిన్నాయో తెలుసుకునేందుకు చాలా కమిటీలు అధ్యయనం చేశాయి.

అచ్చంపేట : శ్రీశైలం ప్రాజెక్టులో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రాజెక్టు పరిస్థితిపై ఇంజినీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2009 అక్టోబరులో కనీవినీ ఎరుగని భారీ ఎత్తున వరదలు వచ్చాయి.

## ఒక్కరోజులోనే 97.54 శాతం మందికి పెన్షన్లు అందించాం



- ఆగస్టు 1న ఏపీలో సామాజిక పెన్షన్ల పంపిణీ
- 64 లక్షల మందికి రూ.2,737 కోట్ల పంపిణీ
- ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చిందన్న సీఎం చంద్రబాబు
- ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు కూడా నిన్ననే ఇచ్చామని వెల్లడి

అమరావతి: (ఆగస్టు 1) ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దానిపై ఇవాళ ట్వీట్ చేశారు.

## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం: సీఎం రేవంత్ రెడ్డి



త్వరలో క్రీడా పాలసీ... హర్యానా రాష్ట్ర విధానాన్ని పరిశీలిస్తున్నామన్న సీఎం

సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినప్పటికీ గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నట్లు వెల్లడి

భూమి ఉంటే మండలానికో మినీ స్టేడియానికి నిధులు ఇస్తామన్న సీఎం

హైదరాబాద్ : క్రీడల విషయంలో హర్యానా రాష్ట్రం విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు.



## వయనాడ్‌లో కాంగ్రెస్ 100 ఇళ్లను నిర్మిస్తుంది: రాహుల్ గాంధీ

- నిన్నటి నుంచి తాను వయనాడ్‌లోనే ఉన్నానన్న రాహుల్ గాంధీ
- నిన్న ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లానన్న రాహుల్ గాంధీ
- ఈరోజు పంచాయతీ అధికారులతో సమావేశమై ప్రమాద వివరాలు తెలుసుకున్నట్లు వెల్లడి

ఢిల్లీ : ప్రకృతి కోపానికి గురైన వయనాడ్‌లో కాంగ్రెస్ 100 ఇళ్లను నిర్మిస్తుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. కేరళలో ఒక్క ప్రాంతంలో గతంలో ఎప్పుడూ ఇంతటి దుర్ఘటన జరగలేదన్నారు. ఢిల్లీలోనూ తాను ఈ అంశాన్ని లేవనెత్తానని తెలిపారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ వయనాడ్‌లో సహాయక శిబిరాలను సందర్శిస్తున్నారు.

# మైక్ ఇస్తే శాపనార్థాలు.. ఇవ్వకపోతే నిరసనలు

- అక్కలూ వారి ఉచ్చులో పడొద్దు: సీఎం రేవంత్రెడ్డి


- ప్రతిపక్ష నేత సభకు రారు.. వచ్చినోళ్లు వాకౌట్ చేసిపోతారు

- స్కిల్స్ యూనివర్సిటీపై, రుణమాఫీపై చర్చ జరగనివ్వలేదు : సీఎం రేవంత్

స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించే వాళ్ల

హైదరాబాద్ : మైక్ ఇస్తే శాపనార్థాలు.. ఇవ్వకపోతే నిరసనలు ఇదేం పద్ధతి అని బీఆర్ఎస్ సభ్యులపై సీఎం రేవంత్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కలూ.. క్షేమం కోరి చెబుతున్నా వారి ఉచ్చులో పడొద్దని హితవుపలికారు.

ఆనాడు నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి వ్యవసాయం, విద్య, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. హైదరాబాద్లో ఐటీ రంగ అభివృద్ధికి రాజీవ్గాంధీ పునాదులు వేసిన విషయాన్ని గుర్తుచేశారు.



గురువారం అసెంబ్లీలో ఆయన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు'పై మాట్లాడారు. ఆనాడు నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి వ్యవసాయం, విద్య, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్స హించారని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశానికి సా ంకే తికను అందు బాటులోకి 2లో

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాకుండా మరోచోట హైకోర్టు భవనం కట్టండి



2లో

హైదరాబాద్ : రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతి స్తున్నాం.. కానీ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో కాకుండా మరో చోట కట్టాలని కోరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్స పరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా మిగతా..2లో

## జులైలో 22 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు



తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్ యువర్ ఈఓ' కార్యక్రమం

టీటీడీ అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వెల్లడి

దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్న టీటీడీ ఈఓ

## విదేశాల్లో 13 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు

విదేశాల్లోని భారత విద్యార్థుల డేటాను విడుదల చేసిన కేంద్ర మంత్రి కీర్తివర్ధన్ సింగ్

అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూకే సహా 108 దేశాల్లో భారతీయ విద్యార్థులు

అత్యధికంగా కెనడాలో 4.27 లక్షల మంది ఇండియన్ స్టూడెంట్స్



ఢిల్లీ: 2024లో ఇప్పటి వరకు 108 దేశాల్లో 13 లక్షలకుపైగా భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం గురువారం పార్లమెంట్‌లో వెల్లడించింది. ఈ మేరకు రాజ్యసభలో కేంద్ర మంత్రి కీర్తివర్ధన్ సింగ్ మిగతా..2లో

# చేతిలో అధికారం లేకుంటే అధినేతలు ఏపీలో ఉండలేరా?

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇదేం దరిద్రం?

2లో



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇదేం దరిద్రం? అధికారం ఉన్నా లేకున్నా అధినేతలు తాము పాలించే రాష్ట్రంలో ఉండాల్సిన అవసరం ఉంది. పవర్ చేతిలో ఉంటే ఒకలా.. పవర్ పోయినంతనే మరోలా వ్యవహరించే

అధికారం ఉన్నా లేకున్నా అధినేతలు తాము పాలించే రాష్ట్రంలో ఉండాల్సిన అవసరం ఉంది

నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు తీరును తప్పు పట్టేవారు

కట్ చేస్తే 2019లో జరిగిన ఎన్నికల్లో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న జగన్ చేతికి అధికార పగ్గాలు

పవర్ పోయినంతనే మరోలా వ్యవహరించే తీరు ఇప్పుడు ఆసక్తికరం

## కర్ణాటక గవర్నర్ పై సీఎం సిద్ధరామయ్య ఎదురుదాడి

మొదటి పేజి తరువాయి

ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంలో రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ తనకు షోకాజ్ నోటీసులు పంపడం పట్ల సీఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. గవర్నర్ కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యారని, రాజ్ భవన్ ను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. సిద్ధరామయ్య నేడు మైసూరు ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ, "ఇలాంటి వాటికి నేనెందుకు భయపడాలి? తప్పు చేస్తే కదా నేను భయపడాలి? ముడా వ్యవహారంలోనే నేను ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదు. బహుశా ఈ వ్యవహారంలో విపక్షనేత ఆర్.అశోక భయపడాలి" అని వ్యాఖ్యానించారు. గవర్నర్ షోకాజ్ నోటీసులు పంపడంతో ముఖ్యమంత్రి వణికిపోతున్నారని విపక్ష నేత అశోక వ్యాఖ్యానించడంపై సిద్ధరామయ్య పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మాజీ మంత్రులు శశికళ జోలే, మురుగేశ్ నిరానీ, జనార్దనరెడ్డి వంటి వారిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, వారిపై ఫిర్యాదులు గవర్నర్ కార్యాలయంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. రాజ్ భవన్ ను కేంద్రం ఏ విధంగా ఉపయోగించుకుంటుందో చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు.

## నాపై దాడికి ఈడీ ప్లాన్ చేసింది : రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

మొదటి పేజి తరువాయి

జులై 29న పార్లమెంట్‌లో తాను చేసిన 'చక్రవ్యూహం' ప్రసంగం అనంతరం తనపై దాడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేసిందని ఆరోపించారు. తనపై దాడికి ప్లాన్ చేస్తున్నట్లు ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తెలిసిందని అన్నారు. చాయ్, బిస్కెట్లతో అధికారుల కోసం ఉత్సాహంతో ఎదురు చూస్తుంటానని ఆయన చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం స్పందించారు. "నా చక్రవ్యూహ ప్రసంగం '2 ఇన్ 1'కు నచ్చలేదు. నాపై దాడికి ప్లాన్ చేసినట్టు ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తెలిసింది. ఛాయ్, బిస్కెట్లతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటాను" అని అన్నారు. కాగా జులై 29న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2024పై రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ విమర్శల దాడి చేశారు. బీజేపీ పార్టీ కమలం సింబల్‌ను ప్రదర్శించిన ఆయన.. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం సిద్ధమైందని విమర్శించారు. వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్ర యుద్ధంలో అభిమన్యుడిని ఆరుగురు వ్యక్తులు చక్రవ్యూహంలో బంధించి చంపారని, తాను కొంచెం పరిశోధన చేసి చక్రవ్యూహాన్ని కనిపెట్టానని, 'పద్మవ్యూహం' అని కూడా పిలవొచ్చని అన్నారు. "పద్మవ్యూహం అంటే 'కమలం ఏర్పడటం'. 21వ శతాబ్దంలో ఒక కొత్త 'చక్రవ్యూహం' ఏర్పడింది. అభిమన్యుడి మాదిరిగా భారతదేశంలోని యువకులు, రైతులు, మహిళలు, చిన్న-మధ్యతరహా వ్యాపారులు నేడు ఆరుగురు వ్యక్తుల కారణంగా నలిగిపోతున్నారు. చక్రవ్యూహంలో ఆరుగురు వ్యక్తులు నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ" అని అన్నారు.

## నీట్ యూజీ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు (శుక్రవారం) కీలక వ్యాఖ్యలు చేసింది. పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు చేయాల్సిన అవసరం లేదని గత నెలలోనే తీర్పు ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ..వాటి కారణాలు వెల్లడిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే లీకేజీ జరిగిందని కోర్టు అభిప్రాయపడింది. పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు జరగలేదని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసే స్థాయిలో జరగలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఝార్ఖండ్ లోని హజారీబాగ్, బీహార్ పాట్నా కేంద్రాల్లో మాత్రమే పేపర్ లీకేజీ జరిగిందని, దీనిపై సీబీఐ దర్యాప్తు కూడా జరుగుతున్నందున పరీక్ష రద్దు చేయాలని అనుకోవడం లేదని తెలిపింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీలో కొన్ని లోపాలు ఉన్నాయనీ, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది. ఇదే క్రమంలో పరీక్షల సంస్కరణల కోసం ఇస్రో మాజీ చీఫ్ కే రాధా కృష్ణన్ నేతృత్వంలో నియమించిన కమిటీకి ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్యానెల్ ను మరింత విస్తరించాలని సూచిస్తూ .. పరీక్ష విధానంలో లోపాలను చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలపై సెప్టెంబర్ 30వ తేదీ లోగా నివేదిక అందజేయాలని స్పష్టం చేసింది. నివేదికను కమిటీ అందజేసిన అనంతరం వాటిలో అమలు చేసే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, విద్యాశాఖ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. వైద్య విద్యలో ప్రవేశం కొరకు నీట్ యూజీ పరీక్షను మే 5న నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 571 నగరాల్లో 4750 సెంటర్లలో పరీక్షలు జరగ్గా, 23 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ ఘటనతో పరీక్ష రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం ఈరోజు తుది తీర్పు వెల్లడించింది.

## ఒక్కరోజులోనే 97.54 శాతం మందికి పెన్షన్లు అందించాం

మొదటి పేజి తరువాయి

1వ తేదీనే ఇంటి వద్ద రూ.2,737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పెన్షన్ల పంపిణీ ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా... కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 97.54 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడించారు. "వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత. పెరిగిన పెన్షన్ ఆ పేదల జీవితాలకు భరోసానిస్తుంది. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు, అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే... ప్రభుత్వంలో భాగం, ప్రజలకు ఏ మంచి చేయాలన్నా వారే కీలకం. అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు అందేశాం. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అనేక సమస్యలు ఉన్నా రూ.5,300 కోట్లు విడుదల చేసి... వారికి దక్కాల్సిన జీతం 1వ తేదీనే చెల్లించాం. రాష్ట్ర పునర్ నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు, వారి సంక్షేమం గురించి ఆలోచించి, వారికి తగిన గౌరవం ఇచ్చే ప్రభుత్వం మాది. కలిసి కష్టపడదాం... రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం" అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



హర్యానా రాష్ట్రం విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ సిరాజ్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన బిల్లుపై శాస నసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... త్వరలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌ను బ్యాగరికంచెకు షిఫ్ట్ చేయాలని భావిస్తున్నామన్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీ పక్కన మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం బీసీసీఐతో చర్చించామన్నారు. అంతర్జాతీయస్థాయి క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలని బీసీసీఐని కోరామని, వారు కూడా అందుకు ముందుకు వచ్చారన్నారు. స్పోర్ట్స్ కోసం నిధులతో పాటు ప్రత్యేక కార్యాచరణ ఉంటుందన్నారు. క్రీడాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినప్పటికీ గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ సమావేశాలల్లో స్పోర్ట్స్ పాలసీని ప్రవేశ పెడతామన్నారు. స్పోర్ట్స్ స్టేడియంల ఏర్పాటును ప్రోత్సహించే అంశంపై దృష్టి సారించామన్నారు. బీజేపీ సభ్యుడు చెప్పినట్లు మండలానికి ఓ మినీ స్టేడియం నిర్మిస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. కానీ తెలంగాణలో భూముల విలువ బాగా పెరిగి.. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకుండా పోయాయన్నారు. ఏ మండల కేంద్రంలోనైనా ప్రభుత్వ భూమి ఉంటే స్టేడియం నిర్మాణానికి బడ్జెట్ కేటాయించేందుకు తాము సిద్ధమన్నారు. యువతను వ్యసనాల నుంచి బయటకు తీసుకురావడానికి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఈ సభపై ఆ బాధ్యత ఉందన్నారు. సభ్యులు సూచనలు, సలహాలు ఇస్తే క్రీడావిధానానికి పరిశీలిస్తామన్నారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం సినిమా ఫంక్షన్లకు అంకితమైతే, గచ్చిబౌలిలోని స్టేడియం పెళ్లిళ్లు, పేరంటాలకు, సరూర్ నగర్ స్టేడియం, ఎల్బీనగర్ స్టేడియం రాజకీయ పార్టీల సమావేశాలకు ఉపయోగిస్తున్నారన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే బడ్జెట్‌లో క్రీడల కోసం రూ.321 కోట్లు కేటాయించామన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు డేంజర్ బెల్స్.. భారీ గొయ్యితో పెను ముప్పు

మొదటి పేజి తరువాయి




2009 అక్టోబరులో కనీవినీ ఎరుగని భారీ ఎత్తున వరదలు వచ్చాయి. డ్యాంకు 25.5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం చేరింది. మళ్లీ ఆ స్థాయి వరద వస్తే డ్యాం తట్టుకుట్టుందా? ప్లంజ్‌పూల్‌లో గొయ్యి వల్ల ప్రాజెక్టు భద్రతకు ముప్పు పొంచి ఉందా? 2009 నాటి వరదలకు ఆనకట్ట సహా కుడి, ఎడమ గట్లు ఏమేరకు దెబ్బతిన్నాయో తెలుసుకునేందుకు చాలా కమిటీలు అధ్యయనం చేశాయి. శ్రీశైలం సహా వివిధ ప్రాజెక్టుల భద్రత, నిర్వహణ లోపాలను సమీక్షించేందుకు కేంద్ర జలవనరుల శాఖ 2014 సెప్టెంబరు 23న ఆయా రాష్ట్రాల ఇంజినీరింగ్ నిపుణులతో సమావేశం నిర్వహించింది. అప్పటి రాష్ట్ర ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ), ప్రస్తుత సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

శ్రీశైలం భద్రతపై అధ్యయనం

ఎం.వెంకటేశ్వరరావు, కన్వీనర్ సభ్యులు కర్నూలు ప్రాజెక్ట్స్ సీఈ విశ్వేశ్వరరావు, సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం డైరెక్టర్ భూపాల్ సింగ్, ప్రాజెక్టు డిజైన్ డైరెక్టర్ ఎస్‌కే సిబాల్, ఫౌండేషన్ ఇంజినీరింగ్ డైరెక్టర్ వీఆర్‌కే పుల్లై, సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ (సీ డీఓ) సీఈ గిరిధర్‌రెడ్డి, రిటైర్డ్ సీఈ కేవీ సుబ్బారావు, తెలంగాణ క్వాలిటీ కంట్రోల్ సీఈ ఎం.కృష్ణారావు సభ్యులుగా నిపుణుల క మిటీని నియమించారు. ఈ కమిటీ అదే ఏడాది అక్టోబరు 28న ప్రాజెక్టును పరిశీలించి.. డ్యాం భద్రత కోసం తీసుకోవాల్సిన చ ర్యలపై నివేదిక ఇచ్చింది. 2017 జులై 13న కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్ డాక్టర్ వైకే మూర్తి నేతృత్వంలోని కమిటీ, 2018 జూన్ 11, 12న జలవనరుల శాఖ రిటైర్డ్ ఈఎన్‌సీ పి.రామరాజు, రిటైర్డ్ సీఈ కె.సత్యనారాయణ, రిటైర్డ్ ఈఈ కె.కృష్ణ కమిటీ, 2020 ఫిబ్రవరి 25న కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్, డ్యాం భద్రతా నిపుణుడు ఏబీ పాండ్యా నేతృత్వంలో కేంద్ర నిపుణుల కమిటీ డ్యాంను పరిశీలించాయి. ప్లంజ్‌పూల్‌లో భారీగొ య్యి వల్ల డ్యాంకు ముప్పు పొంచి ఉందని తేల్చాయి.

రెండు తెలుగు రాష్ట్రాల ఇంజినీర్ల కమిటీ

ఈ ఏడాది ఫిబ్రవరి 8న నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) చైర్మన్ వివేక్ త్రిపాఠి నాయకత్వంలో ఎన్‌డీఎస్‌ఏ సభ్యులు, కేంద్ర జలసంఘం, కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ), సెంట్రల్ సాయిల్-మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్‌ఎంఆర్ ఎస్) నిపుణులు, ఏపీ, తెలంగాణ ఇంజినీర్ల కమిటీ సభ్యులు శ్రీ శైలం జలాశయాన్ని సందర్శించారు. ఆనకట్ట స్పిల్‌వే గేట్ల నుంచి అతివేగంగా కింద పడే వరద మళ్లీ ఎగిరి పడే ప్రాంతం (ప్లంజ్‌పూల్)లో ఏర్పడిన భారీ గొయ్యిని పరిశీలించారు. ఈ గొయ్యి 45 మీటర్ల లోతు, 270 మీటర్ల వెడల్పు, 400 మీటర్ల పొడవు ఉంటుందని అంచనా వేశారు. ప్లంజ్‌పూల్ ప్రాంతంలో ఏర్పడిన భారీ గొయ్యితో డ్యాం భద్రతకు, ప్రాజెక్టు రెండు వైపులా ఉన్న గట్లు, ఆనకట్ట పునాదిపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇప్పటికే నష్టం జరిగిన ప్రొటెక్షన్ సిలిండర్స్ రిహాబిలిటేషన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

కేంద్రం నిధుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు?

శ్రీశైలం ప్రాజెక్టు శాశ్వత మరమ్మతుల కోసం 'డ్యాం రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం' (డ్రిప్-2) కింద రూ.139 కోట్లు ఇవ్వాలని ఇంజినీర్లు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. నిధులు ఇవ్వకపోగా పలు కొర్రీలు పెట్టింది. రూ.190 కోట్లతో మరో ప్రతిపాదన పంపిస్తే దానినీ ఆమోదించలేదు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు డాక్టర్ హ్యానిశ్ శాలం, అభిషేక్ కుమార్ నెల రోజుల క్రితం శ్రీశైలం డ్యాంను సందర్శించారు. డ్యాం భద్రతకు రూ.203 కోట్లు నిధులు కావాలని కోరుతూ తాజాగా మరో ప్రతిపాదనను కేంద్రానికి పంపినట్లు కర్నూలు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ సీఈ కబీర్ బాషా తెలిపారు.

# మైక్ ఇస్తే శాపనార్థాలు.. ఇవ్వకపోతే నిరసనలు

మొదటి పేజి తరువాయి



అక్కలూ.. క్షేమం కోరి చెబుతున్నా వారి ఉచ్చులో పడొద్దని హితవుపలికారు. గురువారం అసెంబ్లీలో ఆయన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు'పై మాట్లాడారు. ఆనాడు నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి వ్యవసాయం, విద్య, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్స హించారని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశానికి సా ంకే తికను అందు బాటులోకి తీసు కొచ్చారని చెప్పారు. హైదరాబాద్లో ఐటీ రంగ అభివృద్ధికి రాజీవ్గాంధీ పునాదులు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందన్నారు. వృత్తి నైపుణ్యాలు లేకపోవడం వల్లనే దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబో తున్నామని తెలిపారు. భూమి పూజకు సభ్యులు రావాలని కోరారు. యంగ్ ఇండియాను పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారనీ, ఆయన స్ఫూర్తితో వర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశమని చెప్పారు. స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించే వాళ్ళమన్నారు. ఆయన సభకు రారు, వచ్చినవారు వాకౌట్ చేసి వెళ్లిపోయారని విమర్శించారు. స్కిల్స్ యూనివర్సిటీలో 17 కోర్సులను యూనివర్శిటీలో ప్రవేశపెట్టబోతున్నామనీ, శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఏడాదికి రూ.50వేల నామ మాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించబోతున్నామన్నారు. అవసరమైతే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తామని భరోసానిచ్చారు. వర్సిటీ భూమిపూజకు సభ్యులు రావాలని కోరారు. తొలి ఏడాది ఆరు కోర్సుల ద్వారా రెండు వేల మంది శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. భవిష్యత్లో జిల్లాల్లోనూ అలాంటి కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టడం లేదని విమర్శించారు. రైతు రుణమాఫీపైనా, స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని బీఆరెస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరు అక్కలను తాను సొంత అక్కలుగానే భావిస్తున్నానన్నారు. సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించేలా మీమ్స్ పెడుతున్నారనీ, బీఆర్ఎస్ వాళ్లు ఆదివాసీ ఆడబిడ్డను అవమానించినట్లు కాదా? అని ప్రశ్నించారు. సొంత చెల్లెల్ని జైల్లో పెట్టినా ఢిల్లీ వెళ్లి రాజకీయ ఒప్పందం చేసుకున్న నీచులు వాళ్లు అని విమర్శించారు. దొర పన్నిన కుట్రలో అక్కలు బంధీలయ్యారనీ, వారి క్షేమం కోరి చెబుతున్నా ఆయన ఉచ్చులో నుంచి బయటపడాలని సూచించారు. కావాలనే కేసీఆర్ సభకు రావడంలేదన్నారు. కేసీఆర్, హరీశ్రావులకు రాజకీయ జీవితం ఇచ్చిందే కాంగ్రెస్ అని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించి విజయం సాధించామన్నారు. దళితబిడ్డలు సంతోషపడే వేళ ప్రధాన ప్రతిపక్షం సభను వాకౌట్ చేసి పోవడం సరిగాదన్నారు.

# చేతిలో అధికారం లేకుంటే అధినేతలు ఏపీలో ఉండలేరా?

మొదటి పేజి తరువాయి

పవర్ చేతిలో ఉంటే ఒకలా.. పవర్ పోయినంతనే మరోలా వ్యవహరించే తీరు ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. ఆ టైంలో జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉండేవారు. ఏదైనా కార్యక్రమాలు ఉన్నా.. ఆందోళనలు ఉన్నా ఆయన ఏపీకి వచ్చేవారు. కట్ చేస్తే 2019లో జరిగిన ఎన్నికల్లో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న జగన్ చేతికి అధికార పగ్గాలు వచ్చాయి. అప్పటివరకు ఏపీని పాలించిన చంద్రబాబు.. కొద్దికాలానికే హైదరాబాద్ కు షిప్టు అయ్యారు. అంశాల వారీగా.. సందర్భానికి తగ్గట్లు ఏపీకి రావటం.. కొద్ది రోజులు ఉండటం ఆ తర్వాత హైదరాబాద్ కు వెళ్లటం చేసేవారు. ఈ సందర్భంగా నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు తీరును తప్పు పట్టేవారు. బహిరంగంగా విమర్శించే వారు కూడా. విపక్ష నేతగా చంద్రబాబు ఏపీలో ఉండకుండా హైదరాబాద్ లో ఉండటం ఏమిటని ప్రశ్నించేవారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మాత్రమే కాదు.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం హైదరాబాద్ - గన్నవరం న్నట్లుగా సాగేది. ఎక్కువగా హైదరాబాద్ లో ఉండేవారు. గతంలో వీరిద్దరు ఇలా చేస్తే.. ఇప్పుడు వైసీపీ అధినేత వారి దారిలోనే నడుస్తున్నారు. గతంలో చంద్రబాబు.. పవన్ లను తాను విమర్శించానన్న విషయాన్ని వదిలేసి.. తనను విమర్శించే అవకాశాన్ని ఇచ్చేలా జగన్ తీరు ఉంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత ఆయన బెంగళూరుకు షిఫ్టు అయ్యారు. సందర్భానికి తగ్గట్లు గన్నవరం వస్తూ.. కొద్ది రోజులు ఉండి.. మళ్లీ బెంగళూరుకు వెళ్లిపోతున్నారు. గత వారమే గన్నవరం వచ్చిన ఆయన.. తిరిగి బెంగళూరుకు వెళ్లిపోతున్నారు. దీనికి సంబంధించిన జగన్ షెడ్యూల్ ను అధికారులు విడుదల చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టుకు శుక్రవారం మధ్యాహ్నం చేరుకొని సాయంత్రానికి బెంగళూరుకు చేరుకోనున్నారు. సాయంత్రం 4.20 గంటలకు గన్నవరం ఎయిర్



పోర్టు చేరుకొని.. సాయంత్రం 6.40గంటలకు బెంగళూరు కెంపేగౌడ్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడినుంచి యలహంక నివాసానికి వెళ్లనున్నారు. ఇదంతా చూస్తే.. చేతిలో అధికారం ఉంటే ఏపీలో.. పవర్ లేనంతనే వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్న అధినేతల తీరు చూస్తే.. ఏపీకి ఇదేం దరిద్రం అనుకోకుండా ఉండలేని దుస్థితి.

## విదేశాల్లో 13 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు

మొదటి పేజి తరువాయి

భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం గురువారం పార్లమెంట్‌లో వెల్లడించింది. ఈ మేరకు రాజ్యసభలో కేంద్ర మంత్రి కీర్తివర్ధన్ సింగ్ విద్యార్థుల తాలూకు ఓ ప్రత్యేక డేటాను విడుదల చేశారు. ఈ డేటా ప్రకారం 13,35,878 మంది భారతీయ విద్యార్థులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూకే, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, రష్యా, ఇజ్రాయిల్, ఉక్రెయిన్ సహా 108 దేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అదే గతేడాది ఈ సంఖ్య 13,18,955గా ఉంది. 2022లో 9,07,404 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిసింది. ఇక అత్యధికంగా కెనడాలో 4.27 లక్షల మంది ఇండియన్ స్టూడెంట్స్ చదువుతున్నారు. ఆ తర్వాతి స్థానంలో వరుసగా యూఎస్ లో 3,37,630, చైనాలో 8,580, ఉక్రెయిన్‌లో 2510, ఇజ్రాయిల్‌లో 900, పాకిస్థాన్‌లో 14 మంది చదువుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన విద్యార్థులు ఉన్న ఆయా దేశాల్లో అక్కడి భారత ఎంబసీ, మిషన్ అధికారులు క్రమం తప్పకుండా వారితో సంప్రదింపులు జరుపుతూ రాయబార కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించడం జరుగుతుందన్నారు. ఒకవేళ విద్యార్థులకు వ్యక్తిగతంగా ఎంబసీలకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవడం కుదరని పక్షంలో గ్లోబల్ రిస్తా పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించారు. అలాగే విదేశాలకు మొదటిసారి వచ్చే విద్యార్థులకు వెల్‌కం సెర్మనీలను నిర్వహించి, ఆయా దేశాల్లో ఉన్న భద్రతా నియమాలను తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించే సౌలభ్యం కోసం భారతీయులకు వీసా ఫ్రీ ఎంట్రీ ట్రావెల్, వీసా ఆన్ అరైవల్ సౌకర్యాలను అందించే దేశాల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

## జులైలో 22 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు



అమరావతి : తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ ఈఓ శ్యామలరావు 'డయల్ యువర్ ఈఓ' కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులైలో 22 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీవాణి దర్శన టికెట్లు పరిమితం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈఓ మాట్లాడుతూ... తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కాగా, ఇప్పటికే నాసిరకం నెయ్యి సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌ను టీటీడీ బ్లాక్ లిస్టులో పెట్టింది. ఇక తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ఆధునికీకరించాలని నిర్ణయించినట్లు చెప్పిన ఈఓ శ్యామలరావు... ఆ మేరకు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో భక్తుల నుంచి వచ్చిన విమర్శలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి ప్రక్షాళనకు టీటీడీ కార్యాచరణ సిద్ధం చేసిందని ఈఓ శ్యామలరావు ఇటీవలే చెప్పారు.

## వయనాడ్‌లో కాంగ్రెస్ 100 ఇళ్లను నిర్మిస్తుంది: రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం రాహుల్ గాంధీ వయనాడ్‌లో సహాయక శిబిరాలను సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను నిన్నటి నుంచి ఇక్కడే ఉన్నానని... ఇది భయంకరమైన విషాదమన్నారు. నిన్న ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లామని, సహాయక శిబిరాలను కూడా సందర్శించామన్నారు. ఈరోజు తాము పంచాయతీ అధికారులతో సమావేశమయ్యామని, ప్రమాదం ప్రభావంపై వారు వివరించినట్లు తెలిపారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం గురించి వివరించారన్నారు. సాధ్యమైన మేర సాయం చేసేందుకే తాము ఇక్కడ ఉన్నామన్నారు. ఇక్కడ 100కు పైగా ఇళ్లను కాంగ్రెస్ కట్టిస్తుందన్నారు. ఇది ఘోర విషాదమన్నారు. ఈ అంశాన్ని తాను ఢిల్లీలో, ఇక్కడా లేవనెత్తుతానన్నారు. గురువారం రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కొండచరియలు విరిగిపడి ఇంతమంది చనిపోవడం బాధాకరమన్నారు. 1991లో తన తండ్రి రాజీవ్ గాంధీ హత్యకు గురైనప్పుడు ఎంతగా బాధపడ్డానో.. ఇప్పుడు అలాగే బాధపడుతున్నానన్నారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 350 భవనాలు దెబ్బతిన్నాయి. 275 మంది వరకు మృతి చెందారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాకుండా మరోచోట హైకోర్టు భవనం కట్టండి

మొదటి పేజి తరువాయి

శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్స పరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలి. కాబట్టి వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటీ భూములను తీసుకోవద్దని కోరుతున్నా. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100 ఎకరాలు తీసుకుంటామన్న ఆలోచన విరమించుకోవాలి. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి..

కేంద్ర చట్టాల విషయంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సీఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకోస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి. కాబట్టి మీరు సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు.

చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదు

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించరో తెలియడం లేదు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయి. అనధికారిక ఒత్తిడి, బలప్రయోగం చేయడం సరికాదు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదన్నారు కేటీఆర్.

# తల్లిపాల వారోత్సవాలు





టేకులపల్లి,(గౌతమ్ న్యూస్): టేకులపల్లి అంగన్వాడి కేంద్రాలు,తుమ్మలచెలక, 2 సామ్యతండా 3. టేకులపల్లి-2, టేకులపల్లి -3, టేకులపల్లి -4. సెంటలో 11 తల్లిపాల వారోత్సవాలు, కార్యక్రమా సెకౌపీరు' సూపర్ వైజర్ కె.అనురాధ



గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా.. తల్లులకు ? మురుపాల ప్రాముఖ్య, గురించి అవగాహన



కల్పించటం జరిగినది ముర్రుపాలు, బిడ్డ పుట్టిన 2 గం. లోపు ఖచ్చితంగా బిడ్డకు పంట్టించాలి. ఆపాల వలన వానిధినిరోధక శక్తి వుంటుంది పిల్లలు తరచు రోగాల బారిన ఏడకుండా కాపాడుతుంది. అలాగే గధిగిలకు శ్రీమంతాలు అక్షర అక్షరభ్యాసం, చేయటం జరిగినది ఈకార్యక్రమోన కి గర్భినీలు, బాలింతలు, పిల్లలు, మరియు అంగన్వాడి టీచర్స్ హాళిరైనారు. సిహెచ్ రాంబాయమ్మ, శారధ, పద్మ ఇందిరామ్మ భద్రమ్మ, క్రియాలు, చంద్రకల, రమాదేవి, తా పాల్గోన్నారు. టేకులపల్లి సెక్టారు, టేకులపల్లి ప్రాజెక్టు అలాగే గధిణీ స్త్రీల భర్తలు కూడా పాల్గోన్నారు

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించటమే ధ్యేయం



### మరిపెడ జెడ్పీటిసి తేజావత్ శారద రవీందర్

మరిపెడ (గౌతమ్ న్యూస్): మరిపెడ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల మౌలిక వసతులు కల్పించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండటానికి సిద్ధమని మరిపెడ జెడ్పీటిసి తేజావత్ శారద రవీందర్ అన్నారు. శుక్రవారం జడ్పీ నిధులు రూ. మూడు లక్షలతో తానంచర్ల శివారులోని ప్రముఖ గంగమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి తేజావత్ శారద మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర జరుగుతుందని, ఆ సమయంలో తెలంగాణ నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని అన్నారు. భక్తులకు సౌకర్యార్థము అదే విధంగా ఈ ప్రాంతంలో కుల దైవంగా భావించే ప్రజల కోసం రూ. 3లక్షలతో సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అందువలన అందుబాటులో ఉంటూ సేవ చేయటమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు తేజావత్ రవీందర్, దిగజర్ల ముఖేష్, ఆలయ పూజారి లింగన్న, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ-రైతు పొలం బాట





టేకులపల్లి,(గౌతమ్ న్యూస్): టేకులపల్లీ మండల పరిధిలో 9త్ మైల్ తండా మరియు కారుకొండ గ్రామాలలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ-రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ బీకాం సింగ్ గారు మరియు కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్ నందయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ బీకాంసింగ్ గారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ రైతు పొలం బాట ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు తెలియజేశారు. రైతులు భద్రతా సూచనలను పాటిస్తూ పని చేసుకోవాలని వారి మోటార్లకు కెపాసిటర్లను అమర్చి విద్యుత్ను పొదుపు



చేయాలని సూచించారు మరియు కెపాసిటర్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే ఐఎస్ఐ గుర్తింపు కలిగిన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు విరిగిన ప్రమాదకరంగా లూజు లైన్లు ఉన్న విద్యుత్ తీగలు తెగి కిందపడిన వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారు వాటిని సరి చేస్తారని తెలియజేశారు. డిఈ నందయ్యగారు మాట్లాడుతూ రైతులు వారి యొక్క స్టార్టర్ బాడీని ఎర్తింగ్ చేసుకోవాలని మరియు ఆటో స్టాటర్లను ఉపయోగించవద్దని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చినారు. కెపాసిటర్ పెట్టుకుంటే మోటార్ విద్యుత్ ఎంత తీసుకుంటుందో, లేకపోతే విద్యుత్ ఎంత తీసుకుంటుందో రైతులకు చూపించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ఏఈ దేవా గారు, సబ్ ఇంజనీర్ ప్రసాద్, లైన్ మన్ లక్ష్మీనారాయణ అబ్దుల్లా, పవన్, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్ పల్లి పట్టణం లో వనమహోత్సవం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలోని మారుతి నగర్ సమీపంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా టెకోమ, మందారం, గుల్మోర్ వంటి మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ అమర్చడం జరిగింది. ఉద్దేశించి మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వనమహోత్సవం కార్యక్రమంను ఒక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటి, నాటడమే కాకుండా వాటి సంరక్షణకు పాటుపడాలని అలా వాటిని సంరక్షించినప్పుడే వనమహోత్సవం విజయవంతం అవుతుందని అంతేకాకుండా పర్యావరణంకు మేలు



జరుగుతుందని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ జూనియర్ అసిస్టెంట్ విజయ్ నిజాం పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

# ఫ్రైడే డ్రై డే సందర్భంగా 19 వార్డు మురికి కాల్వల పై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్ చేయించడం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఫ్రైడే డ్రై డే సందర్భంగా 19 వార్డు మురికి కాల్వల పై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్ చేయించడం అయినది వర్షపు నీరు ఆగి ఉన్నచోట స్ప్రే చేయించడం ఇండ్లలో కూలర్స్ లో నీరు ఉండటంతో నీరు తీసివేయడం జరిగింది కుండీలలో నిల్వ ఉన్న



నీటిని పరవేసి కుండిను బోర్లా పెట్టించాడమైనది కమిషనర్ మాట్లాడుతూ ఇండ్లలో మూడు రోజులకు ఒకసారి నింపి ఉన్న నీటిని తొలగించాలని కూలర్స్ లో కుండీలలో కొబ్బరి చిప్పలలో టైర్లలో నీరు ఉన్నచో తీసివేయాలని తెలిపినారు ఎక్కడైనా వర్షం పేరు ఆగి ఉన్నచో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం ప్రజలు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సంబరాలు



టేకులపల్లి,(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండల కేంద్రం లో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మెంతిని ప్రభాకర్ అధ్యక్షతన ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణవిజయోత్సవ ర్యాలీ పాలభి షేకం జరిపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరించి అములు చేసుకోవచ్చు అని నిన్న సుప్రీం కోర్టు 7గురు ధర్మహాసనం 6.1నిస్పత్తి న్యాయ మూర్తుల తీర్పు ను మాదిగ, మాదిగ ఉప కులాలు లబ్ది పొందవచ్చు అనిఆశ తో ఆనందం తో గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పోరాట ఫలితం వారిలో ఏంతో ఆనందాన్ని పెంచుకొని విజయోత్సవం చేసి మంద కృష్ణ మాదిగ గారి చిత్ర పటానికి పాలాభిశేఖం చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్నలిమాదిగ మాట్లాడుతూ మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ సుప్రీం కోర్టు లో 7గురి ధర్మ హాసనం తీర్పు మాదిగల లో వెలుగు నింపుతాయి అని ఈ విజయం మంద కృష్ణ మాదిగ గారికి. వారి కుటుంబానికి మరియు అమరులకు ఉద్యమకారులకు అంకితం అని కొనియాడారు ముఖ్యఅతిధి ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి చంగల గురునాధం మాదిగ గారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం భారత దేశచరిత్రలో ఏ కులం చేయని విధంగా పోరాటాలు చేసి మాదిగ మాదిగ ఉపకులాలు లాభం పొందే విధంగా సుప్రీం కోర్టు తీర్పు రాష్ట్రాలు ఎస్సీ ఎస్టీ ల కులాలకు వర్గీకరించి రిజర్వేషన్ లను అమలు చేసుకోవచ్చు అనడంవలన సీఎంరేవంత్ రెడ్డి స్పందించి సుప్రీం కోర్టు తీర్పును గౌరవంచి తక్షణమే అమలు చేస్తామని అసెంబ్లీ లో వాగ్దానం చేయడం చేర్చాంసానీయం అని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జినికి ఇస్తారీ చింతల మోహన్ రావు కుక్కముడి శంకర్ కండె నాగభూషణం,, మెంతిన కొండలరావు, చింతల శురేశ్, ఐనగంటి అర్జున్ రావు మెంతిని సంజీవరావు బొమ్మెర జగన్ మహిళా నాయకులు కారుమంచి గృహలక్ష్మి కొప్పుల కమల కొప్పుల అన్నపూర్ణ యూత్ నాయకులు మేకల సతీష్ అసపాక మహేష్ కోలేపోగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీఏ ప్రభుత్వంతో నే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): పల్లగిరి సమీపంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయమునకు దిగువ (రెండవ పక్క) రహదారికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణ కౌన్సిలర్లు మరియు ఎన్డీఏ నేతలతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి కొండలు, గుట్టలు, గట్లను వారి ఆదాయ వనరులుగా మార్చుకొని అడ్డంగా దోచేశారని విమర్శించారు. ప్రజాభీష్టమైన కూటమి ప్రభుత్వం జనరంజక పాలనను అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, గత ప్రభుత్వ అవినీతి మరకలన్నింటిని కూకటివేళ్ళతో సహా పెకలిస్తామని ఈ సందర్భంగా సౌమ్య తెలియజేశారు

## కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సాయి శంకర్ పుట్టినరోజు వేడుకలు, అన్నదానం నిర్వహించిన

### జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ సిద్దు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు ముజ్జు షేక్





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అన్నదానం, హాస్పిటల్లో రోగులకు పల్లె పంపిణీ చేసిన మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు సిద్దు నాయక్. బానోత్ సిద్దు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి శంకర్ కి ఉన్నత భవిష్యత్తు ఉంది. కాంగ్రెస్ మరింత కీలక పదవులు పొంది, ఉన్నత శిఖరాలని చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నాము. అదేవిధంగా గురువారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు ముజ్జు షేక్. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, సయ్యద్, రాజు, సంతోష్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, ఎండి గౌస్, ఎండి నసీర్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, ఎన్ ఎస్ వి ఐ నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురితో ధర్మాసనం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ

### నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కలిసి మిఠాయిలు పంచుకుంటున్న మార్పస్ ,మస్సాప్ నాయకులు






నందిగామ (గౌతమ్ న్యూస్): 30 సంవత్సరాల మాదిగ జాతి ఆకాంక్ష మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటంతో ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ ఇచ్చిన తీర్పు పై నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచిన అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ(మస్సాప్ ) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగ నియమాకాలను నిలుపుదల చేసి సుప్రీంకోర్టు తీర్పుని అమలు అయ్యేలాగా చూడాలని విజ్ఞప్తి చేశారు వెంటనే తంగిరాల సౌమ్య గారు స్పందిస్తూ ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అన్ని విధాలా న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జిల్లేపల్లి బుజ్జి మాదిగ ,పల్లగిరి మాజీ సర్పంచ్,వేల్పుల బిక్షాలు మాదిగ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,శేషం ఆమోస్ మాదిగ,మస్సాప్ నందిగామ మండల అధ్యక్షులు,మంద యాకోబు మాదిగ, నాయకులు రాజు మాదిగ,మంద యోహాను మాదిగ గద్దల సురేష్ మాదిగ,దారెల్లి అశోక్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ వార్డుకు 50 వేల రూపాయలు కేటాయించిన

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆగష్టు నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్. ఈ సమావేశంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనుల్లో వార్డుల్లో ఉన్న రోడ్లలో గుంతలు పూడ్చివేత మరమ్మతుల పనులకు ప్రతీ వార్డుకు 50 వేల రూపాయలు కేటాయించి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో డీఈ ఉపేందర్, ఏఈ లు సురేష్, కుమార్, కాంగ్రెస్ నాయకులు బుజ్జి వెంకన్న, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మార్నేని రఘు, పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ పేరుతో మాజీ ప్రజా ప్రతినిధులు భూకబ్జాలకు పాల్పడ్డారు

## గిరిజనులకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను కోరిన బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): గురువారం మహబూబాబాద్ కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి మహబూబాబాద్ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ బాబు నాయక్ తండ, సాక్రియ తండాకు చెందిన గిరిజన లంబాడీల భూములను గతంలో మెడికల్ కాలేజ్ పేరుతో వారికి ఉండబడిన వ్యవసాయ భూములు ఆక్రమించుకొని కొంత భూమిలో మెడికల్ కాలేజీ నిర్మించారు మిగతా భూమిలో మాజీ ప్రజా ప్రతినిధులు వేరే సర్వే నెంబర్లతోటి ఆక్రమించుకుని కబ్జాకు పాల్పడ్డారు. కానీ వారికి ఇప్పటివరకు నష్టపరిహారం కానీ భూమి బదులు, భూమి గానీ ఇప్పించలేదు. కనీసం సర్వే కూడా చేయడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రావడం లేదు. ఆ తండా వాసులు జిల్లా కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా ఫలితం లేకపోయింది. ఇకనైనా వారికి నష్టపరిహారంతో పాటు జీవనాధారం కోసం వారికి భూమిని కేటాయించాలని కోరారు.

### భూక్య శ్రీను భూమిని సర్వే చేయాలి

శనిపురం రెవిన్యూ శివారులోని సర్వేనెంబర్ 275, 278, 279 లలో మరియు వారి కుటుంబ సభ్యులకు చెందిన భూములపై ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన వ్యక్తి భూక్య శ్రీను హైకోర్టుకు వెళ్లి భూమి సర్వే చేయాలని ఆర్డర్ తీసుకువచ్చిన కూడా ఈ జిల్లాలో ఉండే కొంతమంది అవినీతి అధికారులు సర్వే చేయడానికి తాత్సారం చేస్తున్నారు. సాధారణంగా తెల్ల పేపర్ పై భూమిని సర్వే చేయాలని రాసి తాసిల్దార్ కార్యాలయంలో ఇస్తే సర్వే చేయాల్సింది పోయి ఒక గిరిజన లంబాడి వ్యక్తి హైకోర్టు నుండి రెండుసార్లు సర్వే చేయాలని ఆర్డర్ తీసుకొచ్చిన కూడా అధికారులు సహకరించడం లేదంటే అధికారులు ఏ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో దీన్ని ద్వారానే తెలుస్తుంది. ఇకనైనా భూక్య శ్రీను కు సంబంధించిన భూమిని హైకోర్టు ఆదేశానుసారం సర్వే చేపించి, హద్దులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వి.ఎస్ లక్ష్మీపురం హజారియా తండా చెందిన గిరిజన లంబాడీలకు ఐ టి డి ఏ ఏటూరు నాగారం ద్వారా భూమి కొనుగోలు పథకం కింద గిరిజనులకు వచ్చిన భూములకు వారికి కేటాయించాలి అని, పై సమస్యలన్నింటికీ గాను జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి తక్షణమే మహబూబాద్ జిల్లాలో గిరిజనులకు ఉండబడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, టౌన్ అధ్యక్షుడు ధరావత్ హాతిరాం నాయక్, అనసూర్య, వినోద్, భూక్య శ్రీను, రవీందర్, బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శనివారం - 03 - ఆగష్టు - 2024

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొౖరజు లింగన్న వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్య దేవి పల్లిగ్రామానికి చెందిన చల్ల నరసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి బాలేనప్పుడు ఆస్పత్రిలో లక్షల రూపాయలు ఖర్చు అయినయి అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొౖరాజు లింగన్న విషయం తెలుసుకొని వెంటనే తక్కెలపల్లి రవీందర్ రావు ఎమ్మెల్సీ కి విషయం తెలియజేయగానే వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా డబ్బులు ఇప్పియడం జరిగింది శుక్రవారం అతని స్వగ్రామంలో లింగన్న చెక్కు అందించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్సీ తక్కేళపల్లి రవీందర్రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో చల్ల మధు, మంద సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు నిరంతరం తోడ్పాటు,ప్రోత్సాహకాన్ని అందిస్తున్న శ్రీ సాయి ఆరాధన క్షేత్రం షిరిడి, విజయవాడ వారికి ప్రత్యేక అభినందనలు

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



నందిగామ **(గౌతమ్ న్యూస్):** కోనయపాలెం గ్రామం నందు శుక్రవారం నాడు 2023-2024 వ వార్షిక సంవత్సరమునకు గాను పదవ తరగతిలో 400కు పైగా మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులకు శ్రీ సాయి ఆరాధన క్షేత్రం షిరిడి, విజయవాడ వారి ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతులు మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్కాలర్ షిప్ లు అందుకున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు నేటి యువతే రేపటి భవిత ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని మనం ఎంత ఉన్నత స్థానంలో ఉన్న మన పుణ్యభూమిని సొంత ఊరును మరచిపోకూడదు. మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న ఆశలను సాధించే దిశగా తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకోవాలి. కలలు కనండి కలలు సహకారం చేసుకోండి అని ప్రపంచ దేశాలు గర్వించదగిన మిస్సైల్ మెన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు ఎప్పుడూ మనకి నిద్రలో ఉన్న వినపడాలి. ఇంతటి మంచి కార్యక్రమానికి నన్ను అతిథిగా ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యం వారికి, ట్రస్ట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి మహంకాళి మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు, స్థానిక ఎంపీటీసీ,సర్పంచ్,ఎన్డీఏ నేతలు, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





## కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలాం గారి మాట అందరికీ స్ఫూర్తి దాయకం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ **(గౌతమ్ న్యూస్):** కంచికచర్ల పట్టణంలో గల ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను కాలేజీ యాజమాన్యం మరియు ఎన్డీఏ నేతలతో కలిసి పంపిణీ చేసిన శాసన సభ్యులు తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటివరకు పాఠశాలలకు పరిమితం అయిన పుస్తకాల పంపిణీని జూనియర్ కళాశాలల విద్యార్థులకు కూడా అందించాలన్న నిర్ణయం హర్షణీయం. నాణ్యమైన విద్య , వైద్యం ఉచితంగా పేదలకు అందించగలిగితే సమాజంలో పేదవారు అందరూ ఉన్నత స్థాయిలోకి రావడానికి ఉపయోగ పడుతుంది. ఉన్నత విద్యావంతుడు అయిన నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా రావడం మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల అందరికీ సంతోషకరం.రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూలన మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది నా దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన సమస్యలు రోడ్డు మరియు ఆట స్థలం ఇవన్నీ రాబోయే రోజుల్లో ఎంఎల్ఏ నిధుల నుండి కేటాయిస్తానని మాట ఇస్తున్నా.అలాగే కాలేజి ప్రిన్సిపాల్ షేక్ హఫీజ్ అహ్మద్, డీఈఓ సత్యనారాయణ రెడ్డి అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు. డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు ప్రత్యేక అభినందనలు గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంది పేద విద్యార్థులకు సహాయం చేస్తూ సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులతో కలసి మొక్కలు నాటడం జరిగినది



## న్యాయవాది సురేష్ బాబుకు సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు ఘననివాళి



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే-ఎమ్మెల్సి పువ్వాడ నాగేశ్వరరావు నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాలోని వట్టికొండ స్వగృహంలో మృతదేహంపై యెర్ర జెండాను, పూలమాలను ఉంచి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ వామపక్ష ఉద్యమ సహచరుడిగా సుదీర్ఘకాలం కలిసి పనిచేశామని, వామపక్ష భావాలతో పేద, బడుగు, బలహీనవర్గాల పక్షం వహించి అనేక పోరాటాలకు సురేష్ బాబు నాయకత్వం వహించారని, న్యాయవాదిగా పేదల పక్షం వహించి వారికి న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. నేటి తరం న్యాయవాదులకు సురేష్ బాబు మార్గదర్శకుడని, ఆదర్శమని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతిని, సురేష్ బాబు మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు. పువ్వాడ వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల రమేష్, దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# 30 సంవత్సరాల కల నెరవేరింది

## అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం మాదిగ, ఉపకులాల జర్నలిస్ట్ సంఘం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్

మానుకోట జిల్లా**(గౌతమ్ న్యూస్):** మాదిగ, ఉపకులాల జర్నలిస్ట్ సంఘం మహబూబాబాద్ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ గురించి జరిగిన సమావేశంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని మాదిగ, ఉప కులాల జర్నలిస్ట్ సంఘం కన్వీనర్ కట్కూరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ ఆశయ సాధనకై చేయాలని కోరారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ జర్నలిస్టులు అన్నారు. గురువారం మానుకోట జిల్లా కేంద్రంలో తెలంగాణ మాదిగ ఆధ్వర్యంలో మహనీయులు అంబేద్కర్ విగ్రహాంకు పూలమాలసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పును మాదిగ, మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా



ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గంగుల యాదగిరి, వల్లపుదాసు సుధీర్ కుమార్, జెల్లి శ్రావణ్, ఇరుకుళ్ల కిరణ్, తప్పెట్ల రాజు, ధర్మారపు శ్రీనివాస్, చింతకుంట్ల యాకాంబ్రం, మాదాసు మహేష్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శిక్షలు జరిమానాలు!!

## వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న

# 6 సెల్ ఫోన్లు రికవరీ

నాగర్ కర్నూల్ వనపర్తి **(గౌతమ్ న్యూస్):** వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడికి గురైన 6 సెల్ ఫోన్ లను రికవరీ చేసినట్లు వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు, వనపర్తి పట్టణానికి చెందిన రాములు యాదవ్, ఖాజ, రఫిక్, సాయి కిరణ్, నగేష్ తో పాటు మరికొన్ని సెల్ఫోన్లు స్వాధీనం చేసుకొని సంబంధిత బాధితులకు అప్పచెప్పినట్లు ఎస్సై జయన్న తెలిపారు, ఇంతే కాక వనపర్తి పట్టణంలో విచ్చలవిడిగా డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 మంది వ్యక్తులకు వెయ్యి రూపాయల చొప్పున




జరిమానా విధిస్తూ మరొక్క వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష పడినట్లు టౌన్ ఎస్ఐ జీవన తెలిపారు, ఇందులో సందీప్ సొంత గ్రామం వనపర్తి, కుమార్, తిరుపతయ్య, పోలికే పాడు గ్రామం గోపాల్పేట మండలం, రాములు మణిగిల గ్రామం పెద్దమందడి మండలం, రాజు అనే వ్యక్తి స్వగృహం రాయనపేట గ్రామం పానగల్ మండలం, రాములు బండపల్లి గ్రామం పానగల్ మండలం అనే వ్యక్తులకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు వనపర్తి టౌన్ ఎస్సై ఎస్సై ఎస్సై జయన్న తెలిపారు, అంతేకాక ఈ మధ్యకాలంలో వనపర్తి పట్టణ పోలీసులు సెల్ ఫోన్ దొంగతనాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మాదకద్రవ్యాలు, గుట్కా పాన్ మసాలా, గంజాయి, మహిళల పైన వేధింపులు, దోపిడీలు, దొంగతనాలు, హత్యలు అరాచకాలు పైన ప్రత్యేక నిఘ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు, సెల్ ఫోన్లు రికవరీ చేయడంలో వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు, ఇష్ట రాజ్యాంగ సెల్ ఫోన్లు, ల్యాప్టాప్ లు, ఇతర వస్తువుల పట్ల, తమ తమ సొంత ఇండ్లు, అద్దె కిరాయి ఇండ్లలో నివాసం ఉన్నా కూడా పూర్తి బాధ్యత వహించాలని ఇష్టారాజ్యంగా ఇండ్లు తెలవకుండా వదిలిపెట్టి, సెల్ ఫోన్లు, లాప్టాప్ లు, దొంగలకు దొరికించడంలో ఇంటి యజమానులు తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు, మీ వస్తున్న కి మీరే బాధ్యత వహించాలని ఇందుకోసం సంబంధిత వస్తువులకు మీరే బాధ్యత



వహించాలని ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎస్సై ఈ సందర్భంగా ఆయన హితవ్ పలికారు, సెల్ ఫోన్ పోయిన, ఇండ్లలో దోపిడీ జరిగినా, లాప్టాప్ పోయిన, హత్యలు అత్యాచారాలు జరిగిన పోలీసులను బాధ్యత చేయడం ఎంతవరకు సమంజసం కాదని ఆయన ఈ సందర్భంగా గౌతమ్ న్యూస్ ఛానల్ ప్రతినిధి రవిశంకర్ గౌడ్ తో అన్నారు, నిజానికి వనపర్తి పట్టణ పోలీసులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, నేతృత్వంలో సంబంధిత పోలీసు సిబ్బంది నిరంతరం శాంతిభద్రతల కోసం పనిచేస్తున్న కూడా పోలీసుల పైన ఆ బందాలు ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు, ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, సెల్ ఫోన్ పట్ల మీకు జాగ్రత్త లేనప్పుడు మీ కుటుంబ పట్ల మీకు ఏ విధంగా జాగ్రత్త ఉంటుందో




ఒక్కసారి గమనించుకోవాలని కూడా ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా సూచించారు, ప్రతి దానికి పోలీసులు వాడుకోవడం మానుకోవాలని ప్రతి ఒక్కరు కూడా పోలీసులకు సహకరించాలని అప్పుడే శాంతి భద్రతలు అదుపులోకి వస్తాయని ఆయన పిలుపునిచ్చారు, ఇప్పటికే వనపర్తి జిల్లా శాంతిభద్రతలతో పాటు అనేక విషయాల్లో ముందంజలో ఉన్న సంగతి గుర్తు చేశారు, ఒక్కసారి వనపర్తి జిల్లా పోలీసుల పట్ల వనపర్తి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శన చేసుకోవాలని అప్పుడే నిజాలు బయటకు వస్తాయని ఆయన సూచించారు, తప్పుడు సమాచారాన్ని తప్పుడు సూచనలను తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వదాంతులను ఇప్పుడు కూడా నమ్మొద్దని ఆయన ఈ సందర్భంగా వనపర్తి ప్రజలకు పిలుపునిచ్చాను, 24 గంటలు ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసుల పట్ల ప్రజలు సహకరించాలని తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఇప్పటికైనా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు,

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ను విజయవంతంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కింద గ్రామాలు పట్టణాల్లో చేపట్టవలసిన కార్యక్రమాల వివరాలు, తీసుకోవలసిన చర్యలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎంఈఓ లు, వైద్య శాఖ అధికారులు, ఇరిగేషన్ డి ఈ లు మరియు ఏఈలు,ఐకెపి ఏపీఎంలు, మెప్మా టి ఎం సి ఎస్ ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 5 నుండి 9 వరకు ఐదు రోజులు పాటు చేపట్టవలసిన రోజువారి కార్యక్రమాల వివరాలు ఆయన తెలిపారు.

### ఆగస్టు 5: నేపథ్యం - మన బాధ్యత

జిల్లాలో ఉన్నఅన్ని గ్రామాల్లో, ప్రతి పట్టణ వార్డుల్లో స్వచ్ఛదనం -పచ్చదనం ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామాల్లో మరియు పట్టణాల్లో పారిశుద్ధ కార్మికులు, అధికారులు, మహిళ సంఘాలు, యువత అందరూ కలిసి గ్రామపంచాయతీ వార్డులు పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు బస్టాండ్లు మరియు హెల్త్ సెంటర్లు తదితర అన్ని ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి. అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనం - మన బాధ్యత, ఇంటింటి తడి పొడి చెత్తను వేరు చేద్దాం, మన ఊరిని శుభ్రంగా ఉంచుదాం తదితర స్లోగన్ ద్వారా ర్యాలీలు నిర్వహించాలి. పారిశుద్ధ్యం, తడి చెత్త పొడి చెత్త సేకరణ, రోడ్లు మరియు కాలువల పరిశుభ్రత పైన ప్రజల్లో అవగాహన కోసం సమావేశాలు నిర్వహించాలి. పాఠశాల విద్యార్థులకు పారిశుధ్యం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించాలి. అన్ని శాఖల అధికారులు వారి యొక్క పని ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి. చెత్త సేకరణ వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ పరికరాలను 100% అమర్చాలని అధికారులను ఆదేశించారు.

### ఆగస్టు 6 : నేపథ్యం - నీళ్లు పట్టేద్దాం - నీరు ని కాపాడుదాం.

గ్రామాల్లో వార్డుల్లో ఉన్న అన్ని త్రాగునీరు ట్యాంకులు శుభ్రపరచడం యువత వయోవృద్ధులు మరియు మహిళలతో చెరువు కట్టల మీద వాకింగ్ మరియు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. పంచాయతీ అధికారులు తాగునీటి పరిశుభ్రత కోసం క్లోరినేషన్ పరీక్షలపై అవగాహన కల్పించాలి. గ్రామాల్లో పట్టణాల్లో ఇంకుడు గుంతలు లేని ఇళ్లను గుర్తించి తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల ఏర్పాటుకు తగిన చర్యలుతీసుకోవాలి. నీటిపారుదల శాఖ అధికారులు జిల్లాలో ఉన్నఅన్ని కాలువలు ల కు ఇరువైపులా మూడు వరుసలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి. మొదటి వరుసలో యూకలిప్టస్ మొక్కలు, రెండవ వరుసలో వెదురు మొక్కలు మరియు మూడవ వరుసలో సుబాబుల మొక్కలు నాటాలని సూచించారు. యూకలిప్టస్ మొక్కల ద్వారా తేనె, వెదురు మొక్కలు వివిధ సాంప్రదాయ పద్ధతులకు ఉపయోగపడుతుందని సుబాబులు పశువుల మేతకు ఉపయోగపడుతుందని తెలిపారు

### ఆగస్టు 7 : నేపథ్యం - సరి చేద్దాం.

జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు పట్టణ వార్డుల్లో మురికి కాలవల్లో పూడికతీత పనులు చేపట్టాలి. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు ఉండకుండా తగు చర్యలు చేపట్టాలి. రహదారుల మధ్య ఏర్పడిన గుంటలను గుర్తించి వాటిని బొగ్గు మిశ్రమం ఉపయోగించి పూడ్చాలి. గ్రామ పట్టణాలు గ్రామాల్లో మరియు పట్టణాల్లో జనసాంద్రత కలిగిన ప్రదేశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి.

### ఆగస్టు 8 : నేపథ్యం - ఆరోగ్యమే మహాభాగ్యం.

అన్ని గ్రామాల్లో పట్టణ వార్డుల్లో జ్వర సర్వే నిర్వహించాలి. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో అన్ని ప్రదేశాల్లో తమ పరిధిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో సుమారుగా గుర్తించాలి. పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, నీటి ద్వారా వచ్చే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు నిర్వహించి మహిళా ఆరోగ్య సమితులు ఏఎన్ఎంలు మరియు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు అందిస్తున్న సేవలు మరియు మందుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఆయిల్ బాల్స్ పెట్టడం, నీటి అవుట్లెట్ అందించడం తదితర కార్యక్రమాలు చేపట్టాలి. జిల్లాలో ఏ బీసీ సెంటర్ల ద్వారా కుక్కల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన చేపట్టాలి. అన్ని కార్యాలు కార్యాలయాలు పాఠశాలల్లో ఔషధ మొక్కలైన తులసి, రణపాల, తిప్పతీగ, నల్ల ఉసిరి మరియు అలోవెరా మొక్కలను తప్పనిసరిగా నాటాలి.

### ఆగస్టు 9 : నేపథ్యం - స్వచ్ఛ కార్యాలయం/ నివాసం -అందరికీ స్వాగతం.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి కూల్చివేయాలి.ప్రతి ఇల్లు మరియు కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న పనికిరాని వస్తువులను తొలగించాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న వస్తువులు తొలగింపు మరియు దుమ్ము కార్యాలయంలో వ్యర్థాలను తొలగించు కార్యక్రమాలు చేపట్టాలి. జిల్లాలోని గుర్తించిన 250 అంగన్వాడీ కేంద్రాల్లో రానున్న 15 రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఆగస్టు 9 తర్వాత ప్రతి గ్రామం మరియు పట్టణ వార్డుల్లో ఎక్కడా చెత్తాచెదారం పారిశుధ్య లోపం మరియు పిచ్చి మొక్కలు ఎక్కడ కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ డి ఆర్ డి ఓ విద్యా చందన, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, డి ఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్, పశువు సంవర్ధిక పురిందేశ్వరరావు, పరిశ్రమల శాఖ తిరుపతయ్య, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ వెల్ఫేర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శనివారం - 03 - ఆగష్టు - 2024

# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకొని

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారు...

### మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.....

మెదక్,(గౌతమ్ న్యూస్): ఆడబిడ్డలను అడ్డం రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అని.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు ఆర్ఎంపి - పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్,గరిగే నర్సింగరావు అన్నారు. ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్, కౌశిక్ రెడ్డి ఇద్దరినీ ఖండిస్తూ. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ఎస్ నాయకులురాజకీయ ప్రయోజనం తప్ప తెలంగాణ



ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ పై చర్చ జరగకుండా ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేస్తున్నారని అన్నారు. కౌశిక్ రెడ్డి శవ రాజకీయం ద్వారాఎమ్మెల్యేగా గెలిచి, విచ్చలవిడిగా మాట్లాడుతున్నాడని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలలోపేఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేస్తుందని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆరోపణలు చేస్తుందనివారు అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదనిగుర్తు చేశారు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగకుండాప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కుట్రనుప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జేబు సంస్థ గా సుప్రీం కోర్టు

### ఎస్ సి ఎస్ టీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకస్తున్నాం

### మాల సంఘం నాయకులు కార్తీక్

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ఎస్ సి వర్గీకరణ తీర్పు సుప్రీం కోర్టు బీజేపీ పార్టీకి మోడీ కి అనుకూలంగా ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని బంటుపేట మాల సంఘం నాయకులు బిట్లుగు కార్తీక్ అన్నారు సుప్రీం కోర్టు మోడీ జేబు సంస్థగా మారింది అని మండి పడ్డారు 7 గురు సభ్యులు గా జడ్జి లు ఆరు గురు మాత్రమే ఏకాభిప్రాయం రాలేదు అన్నారు. తెలుగు రాష్ట్రాల మాలలు డా బి ఆర్ అంబేద్కర్ వారసులు మరో ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేస్తారని తెలిపారు ఈ రోజు వర్గీకరణ రేపు రిజర్వేషన్ రద్దు చేసిన ఆశ్చర్యం పడనవసరం లేదు అన్నారు. ఈరోజు దళితులకు చీకటి రోజు గా తెలిపారు న్యాయ పరమైన పోరాటం చేస్తామని తెలిపారు 9మంది లేక 11 మంది జడ్జి లతో కమిషన్ కోసం బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోని వస్తామన్నారు బీజేపీ నాయకులను గ్రామాలలో తిరుగానియమని హెచ్చరిచ్చారు

# ఎంపీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

### మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ బాయి

మానుకోట /హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు



నాకు ఆవత్ పద్మ భాయ్ శుక్రవారం హైదరాబాదులో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ ను, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ ను తన నివాసంలో కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మ భాయ్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ తో మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంట్ పరిధిలో సరిగ్గా వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు లేని మండలాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. కొన్నిచోట్ల పంటలు, నాట్లు సరిగ్గా వేయక, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వంటకాలం పూర్తి అయ్యే సమయం దగ్గర పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, రైతులని పరామర్శించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని బలరాం నాయక్ ని కోరారు.



# తక్షణమే సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### మెదక్ జిల్లా మాజీ ఎంపీపీల పోరం అధ్యక్షులు, శీవంపేట్ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ.



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్ర మెదక్ జిల్లా మాజీ ఎంపీపీల పోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ గత మాజీ సర్పంచులు తమ తమ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి గ్రామాలను సుందరమయంగా తీర్చిదిద్దడం జరిగిందని వారికి ఉన్న పెండింగ్ బిల్లులు నేటి వరకు వారికి చెల్లించలేకపోవడం చాలా బాధాకరమని నేడు తెలంగాణ అసెంబ్లీ చివరి రోజు కనుక ప్రభుత్వం నేటి సమావేశంలో పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఆపడం సరికాదని తక్షణమే బిల్లులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు



మానుకోట /హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాదులో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హసీల్లా ని కలిసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హసీల్లా తో మహబూబాబాద్ జిల్లా పరిస్థితులు వివరించారు. మానుకోట జిల్లాలో ముస్లిం సోదరులు చాలామంది ఉన్నారు కానీ వారికి ఇలాంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు మాకు కూడా కేటాయిస్తే ముస్లిం సోదరులు ఆర్థికంగా స్థిరపడగలుతాం. మానుకోట జిల్లాలో ముస్లింలను పట్టించుకునే నాయకుడు లేరు. పేద ముస్లిం సోదరులకు పక్క ఇండ్లు కట్టించాలి. రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు మంజూరు చేపించండి అని మానుకోటలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితిని వివరించారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హసీల్లా ని కలిసి బొక్క ఇచ్చి, సన్మానం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు జమీల్ బాయ్, ఫిరోజ్ భాయ్, ఫయాజ్, చాంద్, జాకీర్, జావీద్, అలీమ్, నజీర్, తదితరులు ఉన్నారు.

# మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ



మద్దిరాల (గౌతమ్ న్యూస్): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల నాయకులు ముందుగా టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకొని డప్పు చప్పులతో మాదిగ వాడలో పండగ వాతావరణం నెలకొన్నది అనంతరం పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి బాలయ్య మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఎన్నో అడ్డంకులు అవమానాలు ఎదురైనా తట్టుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే నేడు ఎస్సీ ఎస్టి వర్గీకరణ అని అన్నారు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం శుభ పరిణామ మనీ కొనియాడారు మాదిగలు మందకృష్ణ మాదిగ కు ఎంతో రుణపడి ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము అంజయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాల్వాయి పరశురాములు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరుపటి ఉపేందర్ మద్దిరాల మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము వెంకన్న మాజీ సర్పంచ్ పాల్వాయి అజయ్ కుమార్ ఎంఆర్పిఎస్ నాయకులు గంగ దారి లక్ష్మీకాంత్ మరికంటి మైసయ్య వెంకట్ రాములు పాల్వాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ - 10వ విడతలో 22 మంది బాలకార్మికులకు విముక్తి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-%శ% విడుతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 22 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 20 మంది మగ పిల్లలు మరియు ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని,ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైనదని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్-X లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.

# సీనియర్ న్యాయవాది సురేష్ బాబు మృతికి సంతాపం తెలిపిన

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

### జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సీనియర్ న్యాయవాది సురేష్ బాబు మృతికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంతాపం సీనియర్ న్యాయవాది సురేష్ బాబు మృతి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు, ఏ.ఐ.ఎల్.యు. కు తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు వట్టికొండ నాగేశ్వర్ రావు కుమారుడు అయిన సురేష్ బాబు మధిర ప్రాంతంలోని అల్లి నగరం వాస్తవ్యులు. నిండైన జీవితం జీవించిన సురేష్ బాబు, న్యాయమూర్తుల పట్ల మర్యాద, సహచరుల పట్ల స్నేహం, యువకుల పట్ల ఆప్యాయత తో ప్రవర్తించే సురేష్ బాబు ఒక విజ్ఞాన ఖని అని కొనియాడారు. సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్ గా, నవభారత్ ఫెరో అల్లాయిస్ లీగల్ అడ్వయిజర్ గా, ప్రభుత్వ న్యాయవాదిగా తన బాధ్యతలను అత్యంత నిష్ఠ గా నెరవేర్చారని, ఈ హోదాలన్ని బార్ అసోసియేషన్ అభివృద్ధికి కూడా వినియోగించారని ఏ.ఐ.ఎల్.యు. కొనియాడింది. అనేక సార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా బాధ్యత వహించిన ఆయన సేవలను కమిటీ గుర్తు చేసుకుంది. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నిర్మాణంలో ఆయన సహకారం మరిచిపోలేనిదని ప్రకటన తెలిపింది. న్యాయవాద వృత్తిలో షష్టి పూర్తి చేసిన సురేష్ బాబు నుండి ఆయన వృత్తి నైపుణ్యాలను, నిజాయితీని మనం ఆచరించడం మాత్రమే ఆయనకు సరి అయిన నివాళి అర్పించిన వాళ్ళము అవుతాము అని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు, మిత్రులకు, సహచరులకు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (AILU ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సానుభూతి తెలుపుతూ సంతాపం ప్రకటించింది.

# పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే ఇప్పించాలి

### ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థిక చేయూతనన్దించాలి

### ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు

### ఇల్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్

### నాయక్ కు ట్రైబల్ జర్నలిస్టుల వినతి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా వార్తలు సేకరించి సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థిక చేయూతను అందించాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ కోరారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ నివాస గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మాట్లాడుతూ ట్రైబల్ జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని తక్షణమే వారికి ఐటీడీఏ ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి ఆర్థిక చేయుతను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఇండ్ల స్థలాల కేటాయింపుల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ పిల్లలందరికీ కార్పొరేట్ స్కూల్లో ఉచిత విద్య అందించాలి. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులన్నిటిని కూడా నియంత్రించాలని కోరారు. దీంతో స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ హుస్సేన్ నాయక్ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అధికారులకు దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ నరసింహ నాయక్, భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, జిల్లా నాయకులు భూక్య మోహన్ నాయక్, లావుడియా వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరిక పల్లి మరియు తండా అంగన్వాడిల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు





### అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి ,విజయ

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): పుట్టిన బిడ్డకు ముర్రుపాలను తప్పకుండ తాగించాలని అవి ఎంతో బిడ్డకు శక్తివంతమైనవని ఐసీడీఎస్ గోమారం సెక్టార్ సూపర్వైజర్ వసుమతి అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు, నర్సాపూర్ సీడీపీఓ సూచనలతో ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గోమారం సెక్టర్ పరిధి లోని అంగన్వాడీ టీచర్లతో కలిసి మండలంలోని ఉసిరికపల్లి మరియు ఉసిరికపల్లీ తండా లలో అవగాహనా నిమిత్తం ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తల్లి ప్రసవించిన వెంటనే పుట్టిన బిడ్డకు తేనేలాంటి పదార్థాలను కాకుండా వీలైనంత త్వరలో ముర్రుపాలను అందించాలన్నారు. అవి బిడ్డకు ఎంతో శక్తివంతంగా ఉ పయోగపడతాయన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలను తప్పకుండ తాగించాలని, ఏడో నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధం ఆహారాన్ని కూడ అందించాలని తల్లులకు సూచించారు. తల్లి పాలలో బిడ్డకు కావలసిన పోషకాలతో పాటు నీటి శాతం, ఇతర పోషకాలు కూడ అందుతాయని ఆమె వివరించారు. వారం రోజుల పాటు కొనసాగనున్న తల్లిపాల వారోత్సవాలకు ప్రతి ఒక్కరూ కూడ సహాయ, సహకారలను అందించాలని అంగన్వాడి టీచర్లు విజయ లక్ష్మి,విజయ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉసిరికాపల్లి గ్రామ పంచాయితీ సెక్రటరీ సుష్మా , ఏ ఎన్ ఎం స్వప్న స్కూల్ టీచర్ రాజశేఖర్ రెడ్డి , శ్రీలత, అంగన్వాడీ ఆయా లలిత , ఆశ వర్కర్ గోపమ్మ తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్ నుంచి పీవీ సింధు నిష్క్రమణ



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): పారిస్ ఒలింపిక్స్ లో ఏదొక పతకం సాధిస్తుందని పి.వి సింధుపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి హ్యాట్రిక్ కొడుతుందని అంతా ఊహించారు. కానీ సింధు ఓడింది. పోరాడి ఓడింది. క్వార్టర్స్ చేరు కుండానే ఒలింపిక్స్ నుంచి ఇంటిబాటపట్టింది. గురువారం బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ లో ఆమె 19-21, 14-21తో చైనా క్రీడాకారిణి హే బిన్ జియావో చేతిలో ఘోరంగా ఓడింది. తొలిగేమ్ ను గెలిచే ఛాన్స్ సింధు చేజార్చుకుంది. ఆ తర్వాత ముందుకు సాగలేక పొఇంది.మ్యాచ్ ఆరంభంలో 1-5 తేడాతో వెనకబడ్డ సింధు..మళ్లీ ఎంత ప్రయత్నించినా..ప్రత్యర్థి ఆమెకు ఆధిక్యం సాధించే ఛాన్స్ ఇవ్వలేదు. అయితే 19-19 స్కోరుతో సమం కావడంతో సింధకు మంచి ఛాన్స్ లభించింది. కానీ ప్రత్యర్థికి రెండు పాయింట్లు ఇచ్చింది. దీంతో గేమ్ ను కోల్పోవాల్సి వచ్చింది.ఆధిక్యంలోకి వెళ్లిన ఆనందంలో బిన్ జియానో రెండో గేమ్ లో సత్తా చాటింది. 13-5 తో ఆధిక్యంతో దూసు కెల్లింది. ఇక సింధు పుంచు కోవడం కష్టంగా మారింది. ప్రత్యర్థి అదే ఊపులో ఆడింది. ఈ దశలో సింధు మూడు పాయింట్లు సాధించినా..వెంటనే ప్రత్యర్థి రెండు పాయింట్లు గెలిచి మ్యాచ్ ను సొంతం చేసు కుంది.టోక్యోలో బిన్ జియావో ను ఓడించిన సింధు కాంస్యం గెలిచింది.

# తండాల్లో ఉచిత వైద్యశిభిరాలు



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ,డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు అశోక్ నగర్ సబ్ సెంటర్ పరిధిలోని కీర్య తండాలో డాక్టర్ రాకేష్ , మంగళవారిపేట సబ్ సెంటర్ పరిధిలోని కోడ్తి మాట్ తండా లో డాక్టర్ రుచిత ఆధ్వర్యంలో వైద్యశిభిరాలు నిర్వహించారు.ఈసందర్భంగా బిపి, షుగర్, సీజనల్ వ్యాధులైన సాధారణ జలుబు, దగ్గు, జ్వరము పలు ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు పెరగడం వల్ల మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.నీటి నిల్వలు ఉండకుండా చూడాలని ప్రజలందరూ డ్రై డే పాటించాలని దోమతెరలు , మెష్ లు, వాడాలని సీజన్ లో వాంతులు, విరేచనాలు రాకుండా ఉండాలంటే కాచి చల్లార్చిన నీరు , వేడిగా ఉన్నప్పుడే ఆహారం తీసుకోవడం ఉత్తమం అని చెప్పారు. జ్వరం ఉన్నవారికి మలేరియా ఆర్ డిటీ కిట్స్ ద్వారా పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ వైద్య శిబిరాలలో వైద్య సిబ్బంది డాక్టర్ రాకేష్ ,డాక్టర్ రుచిత,వినోద, రమ్య , ఆశలు కవిత, శారద,అనిత, అంగన్ వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి



ఖానాపురం (గౌతమ్ న్యూస్): ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఖానాపురం మండల తహసిల్దార్ , ఎంపీడీవో లకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని , ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అన్ని రకాల మందులు అందజేసి వారి ప్రాణాలను రక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో దోమ నివారణకు దోమల మందును స్ప్రే చేయాలన్నారు. అలాగే ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామంలో ఇంటింటికి తిరిగి సిజనల్ గా వస్తున్న వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, బీడీ,చేనేత కార్మికులకు, గీత కార్మికులకు నెలకు 4000 రూపాయలు ఇస్తానన్న హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అలాగే వికలాంగులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ పెంచి ఇవ్వాల న్నారు. బీసీ ,ఎస్ సీ ,ఎస్ టి కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోని వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. కుటుంబంలో ఉండబడిన ప్రతి మహిళకు12000రూ"లు వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి ఆటో కార్మికునికి నెలకు 15000/-రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, రైతు కూలి సంఘం నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రామచందర్ ,జిల్లా నాయకులు శివరాత్రి కూమర్ఐతే బిక్షం జనగాం దేవస్వామి బోనగిరి సారయ్య బోనగిరి రామ్మూర్తి ,బోడ సీతారాం తదితరులు పాల్గొన్నారు.




# పాడి పశువుల పెంపకం దారులకు శిక్షణ



ఖానాపురం(గౌతమ్ న్యూస్): చైతన్య మండల సమైక్య కార్యాలయంలో మహిళా శక్తి ప్రోగ్రాం కింద పాడి పశువుల పెంపకం దారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎడి అనిమల్ హస్బండ్రీ బి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ పశువులకు మంచి మేత, వ్యాక్సిన్‌లు అందించడం, ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ వంటి అంశాలపై వివరించారు. ముర్రా, గ్రేడ్ ముర్రా జాతుల గేదెలు, జెర్సీ క్రాస్ బ్రీడ్ ఆవులు అధిక పాల ఉత్పత్తిని ఇస్తాయని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సరిత, వెటర్నరీ డాక్టర్ శ్రీ లక్ష్మీ, ఎపిఎం సుధాకర్, సిసిలు నూరున్నిసా, కరుణ, నరసయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థను కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేద్దాం



రాజకీయంగా విబేధాలు ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థను కాపాడేందుకు సమిష్టిగా కలిసి పని చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. శుక్రవారం శాసనసభలో మంత్రి శ్?రీధర్ బాబు ప్రవేశపెట్టిన సివిల్ కోర్టుల సవరణ బిల్లుపై ఆయన చర్చను ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తూ, స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా విబేధాలు ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థను కాపాడేందుకు సమిష్టిగా కలిసి పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సైబర్ నేరాలు, అత్యాచారాలు, హత్యలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. 'అత్యాచారాలు చేసిన వారికి త్వరగా శిక్షపడేలా చర్యలు తీసుకోవాలి. అత్యాచారాలు, సైబర్‌క్రైమ్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి. బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వాలి.' అని కేటీఆర్ అన్నారు. కేంద్ర కొత్తగా తీసుకొచ్చిన చట్టాలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరేంటో చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్?నించారు. కేంద్రం తెచ్చిన చట్టాలతో రాష్ట్రానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హరించే చట్టాలు తేవడం మంచిది కాదని చెప్పారు. కొత్త చట్టాల వల్ల తెలంగాణను పోలీసు రాజ్యంగా మారుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు.' కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు కొంత మార్పులు చేర్పులు చేశాయి. ఈ చట్టాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

# అభిమానుల కోలాహలం మధ్య శివంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ కుమార్ గుప్త ఘనంగా జన్మదిన వేడుకలు..

## ప్రజలకు ప్రతినిత్యంప్రజాసేవతో పాటు సేవకార్యక్రమాలే ఆయన. సొంతం..

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి..

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రతినిత్యం ప్రజాసేవలో ఉంటూ తన స్వంత డబ్బులతో సేవ కార్యక్రమాలను చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ప్రజలలో ఉండే నిజమైన నాయకుడని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జి, పీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నవీన్ గుప్త జన్మదిన వేడుకలు గురువారం రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా




పాల్గొని బర్త్ డే కేకు కట్ చేసి, శాలువాతో సన్మానం చేసి నవీన్ గుప్తకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుడంటేనే పదవులు, పైరవిలని భావిస్తున్న నేటి తరుణంలో తనకు పదవీ లేకున్నా గాని ప్రజాసేవనే ముఖ్యమని తలిచే నవీన్ గుప్త ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడన్నారు. జన్మదినం జరుపుకుంటున్న నవీన్ గుప్త మాట్లాడుతూ తాను నాయకుడిగా ఆలోచించకుండా ఒక సేవకుడిగా అందరికి అందుబాటులో ఉండి పనిచేయడంతోనే తనకు ఆనందం అని ఆయన అన్నారు. తన జన్మదిన వేడుకలలో పాల్గొని, నాపై ఇంతటి అభిమానాన్ని చూపిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు, అభిమానులకు పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. నవీన్ గుప్త జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు భారీ గజమాలతో ఘనంగా సన్మానించి, బర్త్ డే కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నవీన్ గుప్త పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి, సందడి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ లక్ష్మీకాంతారావు, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, నరేందర్ రెడ్డి, కమల పూల్ సింగ్,గడ్డమీది కృష్ణగౌడ్, బిస్కుంద అంజయ్య, వారాల గణేష్, వంజరి నాగభూషణం,ఇసుగారి శ్రీనివాస్, గౌరీశంకర్, దానబోయిన కృష్ణ, వజ్జ శ్రీనివాస్,కాముని నగేష్, ఇసుగారి అరుణ్, దావుద్, సూర్యం చౌహన్,ఓర్రే మల్లేష్,దొంతి చుక్క శ్రీనివాస్, ఎరుకలి యాదగిరి, భవన్నగారి శ్రీనివాస్, తిరుపతి రాథోడ్,సారా శివరామ గౌడ్,జంగం సురేష్,ఎల్కంటి వినోద్, నవీన్ గుప్త అభిమానులు, పీఎస్జీ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నందిగామలో రైతు బజారు,అన్నా క్యాంటీన్ చుట్టూ దుర్గంధం వెదజల్లుతున్న వైనం

## చూసి చూడనట్లు వెలుతున్న మున్సిపల్ సిబ్బంది







నందిగామ (గౌతమ్ న్యూస్): పట్టణ మున్సిపల్ ఆఫీస్ కు కూతవేటు దూరంలో ఉన్న రైతు బజార్ మరియు త్వరలో ప్రారంబించబోతున్న అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో దుర్గంధం వెదజల్లుతున్న వైనం నందిగామలో కనబడుతుంది. ప్రతినిత్యం రైతులు, కొనుగోలుదారులు,కూరగాయలకు వచ్చిన ప్రజలు ముక్కు మూసుకొకుండా వెళ్ళ లేని పరిస్థితులు నెలకొన్న వైనం. రైతు బజార్ లోని వ్యర్థాలు కాగితాలు కవర్లు మరియు చుట్టుప్రక్కల కూడా తీసుకొచ్చి ఇక్కడే పరిస్థితి అన్ని వ్యర్థాలను గత ప్రభుత్వం నిర్మించిన ఫ్రూట్ మార్కెట్ లో మరి ఎక్కువగా ఒక్క నిమిషం కూడా నిలబడలేని పరిస్థితిలో నేడు కనబడుతున్నాయి. అసలే పట్టణంలో పరిసర ప్రాంతాలలో దోమలు మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉంటాయి అని రైతు బజారుకు వచ్చి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతేకాకుండా పక్కనే అన్నా క్యాంటీన్ చుట్టూ దుర్గంధం వెదజల్లుతూ నేడు ఉండగా రేపు అన్న క్యాంటీన్ మొదలవుగా ఆ వస్తున్న దుర్గం దానికి ఆకలితో వస్తున్నాం పేదవారు ఎలా భోజనం చేస్తారో ఏమో అని ప్రజలు అనుకుంటున్నారు. నిరంతరం అటుగా వెళుతున్న మున్సిపల్ సిబ్బంది చూసి చూడనట్లుగా వెళుతున్నారు. అని అదేవిధంగా ఫ్రూట్స్ మార్కెట్ నిర్మించిన స్థలం లో పిచ్చి చెట్లు , నీరు నిలువ ఉండటం దోమలు పెరిగి వాటి వలన కలిగే ఆరోగ్య నష్టాల గురించి చుట్టుపక్కల నివాసులు , బాటసారులు, భయపడుతున్నారు. ఇకనైనా మా గోడు విని మున్సిపల్ సిబ్బంది మాపైన కనికరించి ఈ రైతు బజార్ పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తారని చుట్టుప్రక్కల నివాసులు, రైతులు, కొనుగోలుదారులు కోరుకుంటున్నారు

# తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం టీచర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించారు. ఈ సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మంచి విద్యా బోధన, వారి భవిష్యత్తును ఉజ్వలంగా రూపుదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని వివరిం చారు. అందుకే తెలంగాణ భవిష్యత్తు తమ చేతిలో కాదు.. ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని తాను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. అందుకే తాము పదవీ బాధ్యతలు తీసుకున్న ఎల్బీ స్టేడియంలోనే ఉపాధ్యాయు లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని ప్రొఫెసర్ కోదండరాం, అధికారులకు విజ్ఞప్తి చేశామని వివరించారు. రాష్ట్ర ప్రజలు 30 వేల ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపి, వారి భవి ష్యత్‌ను ఉపాధ్యాయుల చేతిలో పెట్టారని, వారి భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్ అని తెలిపారు. తెలంగాణ నిర్మాణం, జాతి నిర్మాణం కోసం ఉపాధ్యా యులు కృషి చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి, రాష్ట్ర సాధనలో టీచర్ల పాత్ర విస్మరించలేనిదని, తెలంగాణ ఉద్యమం నిస్తేజ స్థితికి వెళ్లినప్పుడు పొలిటి కల్ జేఏసీ బాధ్యతలు ప్రొఫె సర్ కోదండరాం తీసుకుని ముందుకు వెళ్లామని, వారు కూడా విద్యార్థులకు పాఠాలు చెప్పినవారేనని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు తమ గౌరవం కోసమో.. పిల్లలకు మంచి చదువు వస్తుందనో ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పరిస్థితులను మార్చాలని, ఇందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్ల లను పంపడం ఆత్మగౌరవం గా ప్రజలు భావించేలా మార్పు తీసుకు రావాలని సూచించారు. తెలంగాణలో 30 వేల ప్రభుత్వ పాఠశాల లు ఉంటే అందులో 26 లక్షల విద్యార్థులు చదువు కుంటున్నారని, అదే పది వేల పైచిలుకున్న ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల విద్యార్థులు చదువుతు న్నారని, ప్రభుత్వ పాఠశాల ల్లో అడ్మిషన్లు గతేడాది కంటే 2 లక్షలు తగ్గాయని తెలిపారు. అందుకే తాము విద్యా శాఖను పటిష్టం చేయాలని, పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలనే నిర్ణయంతో బడ్జెట్ కేటా యింపులు పెంచామనపి వివరించారు. ఈ ఏడాది రూ. 21 వేల కోట్లు విద్యకు నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అదే విధంగా విద్యా శాఖకు సీఎం రేవంత్ రెడ్డి వరాలు ప్రకటించారు. ప్రతి పాఠశాల కు పారిశుధ్య కార్మికులను అపాయింట్‌మెంట్ చేయాల ని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చినప్పుడు పేదలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నప్పుడు పాఠశాల లకు ఎందుకు ఇవ్వొద్దని ఆలోచించామని, పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించా మని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే తాను ఈ స్థాయికి వచ్చానని, అందుకే ప్రభుత్వ ఉపాధ్యాయులను తాను సంపూర్ణంగా విశ్వసి స్తానని సీఎం వివరించారు. కేజ్రీవాల్ విద్యా వ్యవస్థను మెరుగుపరచడం వల్లే మూడు సార్లు అధికారం లోకి వచ్చారని గుర్తు చేశారు. మళ్లీ ఒకసారి నన్ను ఇక్కడ చూడాలంటే.. మళ్లీ తెలం గాణలో ప్రజా ప్రభుత్వం రావాలంటే మీరు పని చేయాలి. పేదలు ఆత్మ గౌరవంతో బతకా లంటే.. దొరల గడీల నుంచి దూరం ఉండాలంటే మీరు పని చేయాలి. పేద పిల్లలకు మంచి చదువులు చెప్పాలి. నా బాధ్యత మీదే. మీరే మా ప్రభుత్వానికి బ్రాండ్ అంబా సిడర్లు. మిమ్మల్ని మేం సంపూర్ణంగా విశ్వసిస్తు న్నాం. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో కంటే తెలంగాణ వచ్చాక ఉద్యోగుల పరిస్థితులు దిగజారాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'బాషా పండిట్లకు 20 సంవత్సరాలుగా ప్రమోషన్లు లేవు. మిగిలినవారికి 10 నుంచి 15 ఏళ్ల నుంచి ప్రమోషన్లు లేవు. మా జీవిత కాలంలో ఒక్కసారైనా ప్రమోషన్ చూస్తామా? అని ఉపాధ్యాయుల్లో ఆందోళన ఉన్నదని తెలుసు' అని సీఎం తెలిపారు. అందుకే తాము ప్రమోషన్లు ఇచ్చామని వివరించారు.

# విదేశీ విద్యపైనే మోజు!

విదేశాల్లో చదువుకునేందకు ఇష్టపడే భారతీయ విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతోంది. మధ్య తరగతి ప్రజల్లో ఆదాయం పెరగడం, విదేశాల్లో అధిక జీతాలందించే ఉపాధి అవకాశాలుండటంతో పదేళ్లలో వీరి సంఖ్య రెట్టింపైంది. అదే సమయంలో విదేశాల నుంచి మనదేశంలో చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. అయితే భారతీయ విద్యార్థులు విదేశాలకు భారీగా తరలిపోవడం, వారి ఆదాయ, వ్యయాలు అన్నీ ఇతర దేశాల్లోనే జరుగుతుండటంతో దేశీయ కరెంట్ అకౌంట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.

అమరావతి: విదేశాల్లో ఉన్నత విద్య చదువుకునేందుకు భారతీయ విద్యార్థులు ఆసక్తి మరింత పెరుగుతోంది. అదే సమయంలో భారతీయ విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదు తగ్గుతోంది. దీని కారణంగా భారతదేశ కరెంట్ అకౌంట్ బ్యాలెన్స్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. విదేశాల్లో చదువుకుంటూ.. అక్కడే పని చేసుకుంటున్న వారు డబ్బును తిరిగి భారతదేశానికి పంపడం లేదు. ఫలితంగా సుమారు రూ.50 వేల కోట్ల కరెంట్ అకౌంట్ లోటును తెచ్చిపెట్టినట్టు ఆర్బీఐ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు రిజర్వ్ బ్యాంకు చెబుతున్నదాని ప్రకారం గత పదేళ్లలో భారతీయుల విద్యా ప్రయాణానికి సంబంధించిన వ్యయం రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది. 2014-15లో రూ.20,597 కోట్ల నుంచి 2023-24లో రూ.52 వేల కోట్లకు పెరిగింది. ఈ మొత్తం 2025 నాటికి దేశం నుంచి విదేశాలకు వేళ్లే విద్యార్థుల మొత్తం ఖర్చు రూ.5 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా.

### మన విద్యార్థులు ఇష్టపడుతున్న దేశాలు

యునైటెడ్ స్టేట్స్(అమెరికా), కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), ఆస్ట్రేలియా వంటి దేశాల్లో అధిక ఫీజులు, అత్యధిక జీవన వ్యయాలున్నా భారతీయ విద్యార్థుల విదేశీ విద్యకు ప్రసిద్ధ గమ్యస్థానాలుగా ఉన్నాయి. ఆ తర్వాత జర్మనీ, ఐర్లాండ్, సింగపూర్, రష్యా, ఫిలిప్పీన్స్, ఫ్రాన్స్, న్యూజిలాండ్‌లను ఎంపిక చేసుకుంటున్నారు. అలాగే, దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల్లో ఎక్కువ మంది దక్షిణాసియా, ఆఫ్రికన్ దేశాలకు చెందినవారే. నేపాల్ అత్యధిక సంఖ్యలో విద్యార్థులను భారతదేశానికి పంపుతోంది. 2014-15లో 21 శాతం నుంచి 2021-22లో 28శాతానికి పెరిగింది. 2014-15తో పోలిస్తే ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, మలేషియా, సూడాన్, నైజీరియా విద్యార్థుల శాతం తగ్గింది. భారత్‌కు ఎక్కువ మంది విద్యార్థులను పంపుతున్న దేశాల వరుసలో ఆఫ్ఘనిస్తాన్ 6.72 శాతంతో రెండో, భూటాన్ 3.33 శాతంతో ఆరో దేశంగా నిలుస్తోంది. 2021-22లో అమెరికా విద్యార్థులు 6.71 శాతంతో మూడో స్థానాన్ని, బంగ్లాదేశ్ 5.55 శాతం, యూఏఈ 4.87 శాతంతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



### ఎన్ని చేసినా ప్రయోజనం స్వల్పమే..

అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య క్షీణిస్తున్న క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ) 2020ను తెచ్చింది. ఎక్కువ మంది అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించే లక్ష్యంతో ప్రపంచ అధ్యయన గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు అనేక ప్రతిపాదనలను రూపొందించింది. ఈ క్రమంలోనే యూజీసీ సైతం ద్వంద్వ, ఉమ్మడి డిగ్రీ ప్రోగ్రామ్‌లను అనుమతించేలా మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది. 2018లో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుగా స్టడీ ఇన్ ఇండియా ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీని ద్వారా అత్యుత్తమ స్కాలర్‌షిప్‌లు, ఫీజు మినహాయింపులను అందించేలా రూపొందించింది. అయితే భాగస్వామ్య దేశాలతో ఒప్పందాల ద్వారా విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు ప్రారంభించారు. కానీ, తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో విదేశీ విద్యార్థులను దేశానికి ఆకర్షించడంలో ఈ కార్యక్రమం నత్తనడకన సాగడంతో విఫలమైంది. ప్రభుత్వం తీసుకున్న చొరవతో 2014-15 నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరాల వరకు విదేశీ విద్యార్థుల నమోదు కేవలం 16.68శాతం మాత్రమే పెరిగిందని ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ డేటా చెబుతోంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా ఎఫెక్ట్‌తో విదేశీ విద్యార్థుల సంఖ్య 48,035కు, 2021-22లో 46,878కి తగ్గింది.

### విదేశీ విద్యకు రుణాలు పెరిగాయి..

దేశంలో ఉన్నత విద్య కోసం విద్యార్థులు విదేశాలకు వెళ్లిపోతుండటంతో డెమోగ్రాఫిక్ సమతౌల్యం దెబ్బతింటోంది. మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతిలో ఆదాయం పెరుగుతోంది. స్టాక్ మార్కెట్లు వంటివి లాభాలను సృష్టిస్తున్నాయి. నాన్ బ్యాంక్ ఫైనాన్సియల్ కంపెనీలు సైతం విద్యా రుణాలను గణనీయంగా పెంచాయి. ఫలితంగా విదేశాల్లో ఫీజులు చెల్లించే సామర్థ్యం పెద్ద సమస్య కాకుండాపోయింది. - మహేశ్వర్ పెరి, ఛైర్మన్,కెరీర్స్ 360 సీఈవో

### దేశంలో అంతర్జాతీయ విద్యార్థుల క్షీణత..

భారతీయ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో గణనీయమైన క్షీణతను నమోదు చేస్తున్నాయి. ఆర్బీఐ నివేదిక ప్రకారం భారత్‌లో విద్యా సంబంధిత అంశాల ద్వారా వచ్చే ఆదాయం సగానికి సగం తగ్గింది. 2014-15లో రూ.4,345 కోట్ల నుంచి 2023-24కు రూ.2,068 కోట్లకు పడిపోయింది. అయితే 2022-23తో పోలిస్తే కేవలం విదేశీ మారకపు ఆదాయం స్వల్పంగా పెరిగింది. కోవిడ్ తర్వాత 2021-22లో రూ.912 కోట్ల కనిష్ట స్థాయి నుంచి పుంజుకుంది. అయినప్పటికీ 2014-15తో పోలిస్తే చాలా తక్కువగానే నమోదైంది.

### మహిళా- శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

## అధికారులకు కీలక ఆదేశాలు..!




ఏపీ సచివాలయంలో మహిళా- శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై ఆరా తీశారు. 2014లో ప్రవేశ పెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని లాంటి పథకాల స్థితిగతులను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. ఇక, రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని.. అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా.. మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8, 311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని.. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12, 496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలు పెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయి.. మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. అయితే, గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని వెల్లడించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని అధికారులు వివరించారు. అలాగే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని వెల్లడించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలి.. పథకాలు అందించడమే కాదని.. వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## యూపీలో భారీ వర్షాలు..
## ఇంటి పైకప్పు కూలి నలుగురు మృతి



ఉత్తరప్రదేశ్‌లోని ఎటా జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. భారీ వర్షం కారణంగా ఓ ఇంటి పైకప్పు కూలిపోయింది. దీంతో.. ఒకే కుటుంబానికి చెందిన వృద్ధురాలు, ముగ్గురు బాలికలు శిథిలాల కింద పడి చనిపోయారు. మరో ఇద్దరు పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాలను తొలగిస్తుండగా.. 11 ఏళ్ల బాలిక తన నానమ్మకు అతుక్కుపోయి కనిపించింది. శిథిలాల నుండి బయటకు తీసి వారిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటన జైత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పురా గ్రామంలో చోటు చేసుకుంది. రైతు రామ్ గోపాల్ ఇంట్లో గురువారం రాత్రి 8.30 గంటలకు జరిగింది. రామ్ గోపాల్.. అతని భార్య హాల్ లో నిద్రిస్తుండగా.. అతని తల్లి హొషియార్శ్రీ (64), ముగ్గురు కుమార్తెలు సప్న (16), జూలీ (13), అన్షిక (11)తో పాటు కుమారులు శివ, ఆనంద్ గదిలో నిద్రిస్తున్నారు. అయితే భారీ వర్షానికి రాత్రి ఒక్కసారిగా గది పైకప్పు కూలిపోయింది. పైకప్పు కూలిన వెంటనే పెద్ద ఎత్తున పేలుడు శబ్దం వినిపించడంతో గ్రామస్థులు రామ్ గోపాల్ ఇంటి వైపు పరుగులు తీశారు. అక్కడి దృశ్యాన్ని చూసి జనం వణికిపోయారు. వెంటనే శిథిలాల తొలగింపు ప్రారంభించారు. శిథిలాల కింద రామ్‌గోపాల్ తల్లితో పాటు అతని ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు సమాధి అయ్యారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. అక్కడి చేరుకున్న పోలీసులు, గ్రామస్థుల సహకారంతో శిథిలాలను తొలగించారు. శిథిలాల కింద ఒకే మంచంపై అమ్మమ్మ, అన్షిక మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇద్దరూ ఒకరికొకరు అతుక్కుపోయారు. అమ్మమ్మ తనని రక్షించడానికి కౌగిలించుకున్నట్లు అనిపించింది. ఇద్దరు కుమారులతో పాటు సప్న, జూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మరో ఆస్పత్రికి తీసుకెళుతుండగా సప్న, జూలీ మృతి చెందారు. శివ, ఆనంద్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## మోడీ పాపులారిటీకి ఎదురులేదు..
## గ్లోబల్ లీడర్స్ జాబితాలో ఫస్ట్ ప్లేస్..



ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో, వరసగా మూడోసారి ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్ష పార్టీలన్నీ జట్టు కట్టి ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ, బీజేపీ సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధాని మోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతో పాటు అటు అమెరికాతో స్నేహ సంబంధాలని కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఇజ్రాయిల్-హమాస్, ఉక్రెయిన్-రష్యా యుద్ధాలు జరుగుతున్న ఈ సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్‌లో, ప్రజాదరణలో ప్రధాని నరేంద్రమోడీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ మరోసారి 69 శాతం ఆమోదం రేటింగ్‌లతో అత్యంత ప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవల సర్వే పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రసిద్ధ నేతగా ఉన్న మోడీ ఉన్నారని, అయితే గతంలో పోలిస్తే కొంచెం (7శాతం) అప్రూవల్ రేటింగ్ తగ్గినట్లు చెప్పింది. అత్యధికంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ (20 శాతం), అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ (39 శాతం), కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో (29 శాతం)ల యొక్క అప్రూవల్ రేటింగ్ దారుణంగా క్షీణిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. అనూహ్యంగా యూకే ప్రధాని కైర్ స్టార్మర్, మాజీ ప్రధాని రిషి సునాక్ స్థానంలో ప్రపంచ ప్రముఖ నాయకుల జాబితాలో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. జూలై 2024లో ఉన్న ఆమోదం రేటింగ్‌తో ఈ జాబితా వెలువడింది.

### ప్రపంచంలో టాప్-10 ప్రజాదరణ కలిగిన నేతలు వీరే..

1) నరేంద్రమోడీ - భారత్ 2) ఆండ్రెస్ మాన్యువల్ లోపెజ్ ఒబ్రడార్ - మెక్సికో అధ్యక్షుడు 3) జేవియర్ మిలీ - అర్జెంటీనా అధ్యక్షుడు 4) వియోలా అమ్హెర్డ్- స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సిలర్ 5) సైమన్ హారిస్ - ఐర్లాండ్ మంత్రి 6) కీర్ స్టార్మర్ - యూకే ప్రధాని 7 డోనాల్డ్ టస్క్ - పోలాండ్ మాజీ ప్రధాన మంత్రి 8) ఆంథోనీ అల్బనీస్ - ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి 9) పెడ్రో సాంచెజ్ - స్పెయిన్ ప్రధాన మంత్రి 10 జార్జియా మెలోని - ఇటలీ ప్రధాన మంత్రి

# ప్రైవేటీకరణపై పోరాటమే శరణ్యం!




సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెపుతూనే, మరోపక్క వేలం పాటలు పెట్టడం ఎందుకోసం? ఇది ప్రజలను, కార్మికులను పక్కదారి పట్టించి మోసగించడం కాదా? మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రయివే టీకరణ విధానాలను దూకుడుగా అమలు చేస్తోంది. అందులో భాగంగా సింగరేణి ప్రైవేటీకరణకు పూనుకుంది. వారికి కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యలు ముఖ్యం కాదు. వారికి కేవలం లాభాలు దండుకోవడమే లక్ష్యం. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా దూకుడుగా ప్రయివేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గు వేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది.

### ప్రభుత్వం తవ్వకాలు జరిపితే..

రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వ రంగ సంస్థ. ఇది వేలాది మంది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దాంతో పాటు, కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి, సంస్కృతి పరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సంస్థను వేలంపాట నిర్వహించడం ద్వారా ప్రైవేటీకరించడం ఎంత మాత్రం తగదు. ప్రయివేటీకరణ వల్ల ఆ సంస్థతో పాటు కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్త వంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి ద్వారా బొగ్గు తవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారు చౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారా ళంగా, చౌవకగా లభిస్తుంది. కార్మికుల, ప్రజల ప్రాధాన్యతలను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయడం దుర్మార్గం, శోచనీయం.

### సింగరేణికి నష్టం తెచ్చే చర్యలు..

పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి. యూపీఏ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియాలో 10 శాతం వాటాలు అమ్మితే, మోడీ ప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మింది. తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003లో సింగరేణి 15 రోజులు పాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటాలు జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు. మోడీ ప్రభుత్వం ప్రయివేటు వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బొగ్గు దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితో పాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని నిబంధనలు కూడా విధించింది. దీంతో టన్ను బొగ్గు రూ.3,500, రూ.4000 కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఏపీ ప్రభుత్వం గతంలో టన్ను రూ.18 వేల రూపాయల చొప్పున 7 లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రైవేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది.

### ఐక్యంగా అడ్డుకోవాలి!

గోదావరి నది పరివాహ ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్ లను గుర్తించింది. ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది.' శ్రావణపల్లి' లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాట ద్వారా సింగరేణి దక్కించుకోవాలని బీజేపీ ప్రభుత్వం నిర్దేశిస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రైవేటు వారికి ఇచ్చి వేశారు. దీనివల్ల క్రమంగా సింగరేణి నష్టాల్లోకి జారుకుంటుంది. బీజేపీ పాలకులకు అదే కావాలి. అందుకే వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు, వారి కుటుంబాలు అశేష ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో బొగ్గు బ్లాకులన్నీ సింగరేణి హక్కుగా పరిగణించి తీరాలి. నేరుగా సింగరేణికే బొగ్గు బ్లాకులు ఇచ్చి తీరాలి. దొడ్డిదారిన సింగరేణిని వేలం ద్వారా ప్రయివేటీకరించేందుకు జరిగే కుట్రను కార్మిక వర్గం, ప్రజలు, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఐక్యంగా అడ్డుకోవాలి. వేలం పాటలను ప్రభుత్వ రద్దు చేసేదాక పట్టు విడవక పోరాడాలి.

# సబ్ కా వికాస్‌కు బీసీలు అనర్హులా




దేశంలోని జనాభాలో ఎక్కువ మంది బీసీలే అనే విషయం తెలిసినా కూడా కేంద్రంలో ఉన్న బీజేపీ బీసీలకు అన్యాయం చేస్తూనే వస్తోంది. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని పద్దులు చూస్తుంటే బీసీలకు కేంద్రం ఇచ్చింది ఏమీ లేదని స్పష్టంగా అర్థమవుతోంది. దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది బీసీలు ఉంటే వారికి కేవలం రూ.2,300 కోట్లు కేటాయించడం అత్యంత దారుణం. ఓ వైపు బీసీలు ఇప్పటికే అత్యంత వెనుకబడి ఉన్నారని బాధపడుతూ ఉంటే.. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది బీసీలకు వెన్నుపోటు పొడుస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఉంది. పైగా కేంద్రంలో ఓబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా పొద్దు వెళ్లబుచ్చుతోంది.

### బీసీలకు వెన్నుపోటు

ప్రధాని నరేంద్ర మోడీ తాను బీసీనని చెప్పి బీసీలందరికీ వెన్నుపోటు పొడిచారు. బీసీల వెన్నుతడతాం అని చెప్పే నాయకులంతా వెన్నుపోటు పొడవడానికే తమ సమయం కేటాయిస్తున్నారని స్పష్టంగా అర్థమైపోతోంది. మోడీ బీసీని అని చెప్పుకుంటూ.. బీసీల ఓట్లు రాబట్టుకుంటూ ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీలకు కొంచెం కూడా మంచి చేయడం లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాన్ని వీడాలని బీసీ సంఘాలు కేంద్రాన్ని హెచ్చరిస్తున్నాయి. బడ్జెట్‌ను సవరించి బీసీలకు రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాయి. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ ఉండడమే కాకుండా.. అట్టడుగు వర్గాలపై తీవ్రమైన వివక్ష చూపిస్తోంది కేంద్ర ప్రభుత్వం. మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోటా, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతోనే బీసీలకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టంగా అర్థం అవుతోంది. ప్రధాని మోదీ 'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్' అంటూ ఉంటారు.. కూటమి నేతలు కూడా అదే చెబుతూ ఉంటారు. కానీ ఇక్కడ 'సబ్ కా వికాస్' కు బీసీలు అనర్హులేమోనని అనిపిస్తోంది.

### ఈ సూచనలు పాటించాలి..

కేంద్రం బీసీలకు అన్యాయం చేయగా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బీసీలకు మంచి చేయడానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయం. బీసీ వెల్ఫేర్‌కు రూ. 9,200 కోట్లు కేటాయించడం సంతోషకరం. అలాగే రాష్ట్ర కులగణన చేపట్టి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామనడం, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ ఉపవర్గీకరణ చేస్తామని చెప్పడం కూడా నిజంగా అభినందనీయం. రిజర్వేషన్ పెంచడం వలన బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి. కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని.. బీసీ వర్గాలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాయి.

# బాల్య వివాహాలపై .. ఈ తీర్పు ఓ మైలురాయి


మైనర్ ముస్లిం బాలికకు 18 ఏళ్లలోపు వివాహాన్ని నిర్వహించారనే ఆరోపణలపై గత నెల 15వ తారీఖున కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయ వ్యవస్థలో ఓ మైలురాయి లాంటిది. బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుందని, ప్రతి భారతీయుడు మొదట దేశ పౌరుడని, ఆ తరువాతనే మతంలో సభ్యుడు అవుతాడని, పౌరసత్వం మొదటిది, మతం ద్వితీయమైనదని తీర్పు ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ తీర్పులోని ఒక్కొక్క వాక్యం ఒక్కో ఆణిముత్యం లాంటిది. ఈ తీర్పులో తొలుత మనం భారతీయులం అనే వ్యాఖ్యానం విస్తృత అర్థాన్ని ఇస్తుంది. దేశం మొత్తం మీద ఒకే దేశం - ఒకే చట్టం గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. దేశంలో మతం అనేది వ్యక్తిగతానికి సంబంధించిన విషయంగా పరిగణించాలి. బాల్య వివాహాలు శతాబ్దాలుగా వివిధ సంస్కృతులు, ప్రాంతాలలో కొనసాగుతున్న ఒక లోతైన సామాజిక సమస్య. బాలల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుపై దీని హానికరమైన ప్రభావాలను గుర్తించి అనేక దేశాలు బాలల హక్కులను రక్షించడానికి చట్టాన్ని రూపొందించాయి. మన దేశంలో బాల్య వివాహాల ఆచారాన్ని తొలిసారిగా 1929లో బాల్య వివాహ నిరోధక చట్టం - 1929 ద్వారా చట్టబద్ధంగా నిషేధించబడింది. 1978లో చేసిన చట్టం మహిళలకు కనీస వయస్సును 18 ఏళ్లకు, పురుషులకు 21 ఏళ్లకు పెంచింది. బాల్యవివాహాల నిషేధ చట్టం-2006 చట్టం కూడా ఇదే కనీస వయో పరిమితులను కలిగి ఉంది.



### బాల్యవివాహాల తీరు తెన్నులు

భారతదేశంలో 2.4 కోట్లకు పైగా బాల వధువులు ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ప్రకారం ప్రపంచంలోని ఆరు కోట్ల బాల్య వివాహాలలో 40 శాతం మన దేశంలోనే జరుగుతున్నాయి. ప్రపంచంలో బాల్య వివాహాల రేటులో మనదేశం 14వ స్థానంలో ఉందని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ సంస్థ తెలిపింది. విభిన్న వివాహ సంప్రదాయాలు, ఆచారాలు, ప్రాంతాలు, కులాలు తెగలు ఉండడం వలన దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఆగ్నేయం కంటే బాల్య వివాహాల రేటు ఎక్కువగా ఉంది. పశ్చిమ బెంగాల్, బిహార్, త్రిపురలలో 20 నుండి 24 వయస్సు గల స్త్రీలలో 40 శాతం కంటే ఎక్కువ మంది 18 సం. కంటే తక్కువ వయస్సులో వివాహం అయిన వారు ఉన్నారు. కేరళలో 18 ఏళ్లలోపు వివాహం చేసుకున్న మహిళలు 2015-16లో 7.6 శాతం నుండి 2019-20లో 6.3 శాతానికి చేరుకున్నారు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ 2019-21 ప్రకారం 20 నుండి 24 మధ్య వయస్సు గల స్త్రీలలో 23 శాతం మంది 18 సం. కంటే ముందే వివాహం చేసుకున్నారు. 2005-06 ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3 సర్వేలో 47 శాతం నుండి 2015-16 ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వే-4లో 27 శాతానికి బాల్య వివాహాలు తగ్గాయి.

### బాల్యవివాహం పరిణామాలు..



బాల్య వివాహాలు అమ్మాయిలు, అబ్బాయిలు ఇద్దరినీ ప్రభావితం చేసినా కూడా, ఆడపిల్లలను మాత్రం అసమానంగా ప్రభావితం చేస్తాయి. బాలికల బాల్యాన్ని తుంచి వేస్తాయి. పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. శిశు మరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు లాంటి ఆరోగ్య సమస్యలకు ఈ వివాహాలు దారి తీస్తాయి. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. డిప్రెషన్, ఆందోళన కలిగించి మానసిక గాయాలకు దారితీసే పరిస్థితులను కలిగిస్తాయి. కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దోహదపడి సామాజిక ఒంటరితనాన్ని పెంచుతాయి. గృహ హింస, లైంగిక వేధింపుల ప్రమాదాలను, ప్రసూతి మరణాల రోగాల రేటును పెంచుతాయి. తక్కువ వయస్సు తల్లులకు జన్మించిన పిల్లలు అధిక మరణాల రేటును కలిగి ఉంటారు.

### పరిష్కారాలు..

బాల్య వివాహాలను అంతం చేయడం కోసం వ్యవస్థలన్నీ సమన్వయంతో కూడిన చర్యల వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. ప్రతీ వివాహం అధికారికంగా నమోదు చేయడం తప్పనిసరి చేయాలి. బాలికలకు సాధికారత కల్పించాలి. బాలికలకు వారి కుటుంబాలకు ఆర్థిక మద్దతు కల్పించాలి. బాలికలకు ఉన్నతమైన నాణ్యత కలిగిన విద్యను అందించాలి. చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ వివాహాలపై అధికారులు, మీడియా ప్రజలలో అవగాహన కల్పించాలి. ఈ చట్టాల నిబంధనలు అతిక్రమించిన వారిపై శిక్ష కఠినంగా అమలు చేయాలి.